# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ ఆదివారం, 24 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 109 పేజీలు 08 వెల : 6/-





**మహాలో ఎన్‌డీఏ**

**233 స్థానాలలో విజయం**

**48 సీట్లకే పరిమితమైన ఎంవీఏ**

**ప్రభావం చూపలేకపోయిన శరద్ పవార్, ఉద్ధవ్ థాకరే**

# మహారాష్ట్రలో మహాయుతి కూటమి విజయం




**ముంబయి:** మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలలో అధికార మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. శాసనసభలోని మొత్తం 288 స్థానాలలో మహాయుతికి 233 స్థానాలు లభించాయి. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) 50 స్థానాలకే పరిమితమైంది. ఇతరులు 5 సీట్లు గెలుచుకున్నారు. మహాయుతిలో బీజేపీకి 132, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు 57, అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీకి 41 స్థానాలు వచ్చాయి. ప్రతిపక్ష ఎంవీఏలో కాంగ్రెస్ 16, ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన 20, శరద్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీ 10 స్థానాలలో విజయం సాధించాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో కేవలం 125 శాసనసభ స్థానాలలో మాత్రమే ఆధిక్యత కనబరచిన ఎన్డీఏ ఇప్పుడు ఏకంగా 228 సీట్లను సొంతం చేసుకోగలిగింది. రాష్ట్రంలో మొత్తం 48 పార్లమెంటరీ స్థానాలు ఉండగా ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏకు కేవలం 17 మాత్రమే లభించిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికలలో పేలవమైన ప్రదర్శన కనబరచిన స్థానాలలో ఇప్పుడు మహాయుతి కూటమి గణనీయమైన విజయాలను నమోదు చేసుకోవడం గమనార్హం. ఒకవైపు గతంలో ఆధిక్యత కనబరచిన స్థానాలను నిలుపుకుంటూనే మరోవైపు ఎంవీఏకు గట్టి పట్టున్న ప్రాంతాలలో కూడా మహాయుతి పాగా వేసింది. మహారాష్ట్రలో ముస్లింల ప్రాబల్యం అధికంగా ఉన్న 31 నియోజకవర్గాలలో కూడా ఎన్డీఏ తన ఆధిక్యతను చాటుకుంది. మహారాష్ట్ర ఎన్నికలలో మహాయుతి కూటమి ఘన విజయం సాధించడానికి ప్రధానంగా లడ్కీ బహిన్ పథకం దోహదపడిందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ పథకం మహిళా ఓటర్లను విశేషంగా ఆకర్షించింది. లోక్‌సభ ఎన్నికలలో ఎదురు దెబ్బలు తిన్న తర్వాత మహాయుతి ప్రభుత్వం ఓటర్లను ఆకర్షించేందుకు అనేక పథకాలను ప్రకటించింది. వాటిలో లడ్కీ బహిన్ కీలకమైనది. రాష్ట్రంలోని ప్రతి మహిళకూ ఈ పథకం ద్వారా రూ.1,500 ఆర్థిక సాయం అందుతోంది. అదీకాక లోక్‌సభ ఎన్నికలలో పరాజయాలు చవిచూసిన తర్వాత ఎన్డీఏలో కదలిక మొదలైంది. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు కలిసికట్టుగా సమన్వయంతో పని చేశాయి. రాష్ట్రంలో దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ కీలక నేతలుగా తమ స్థానాలను సుస్థిరం చేసుకోవడంతో ఎన్డీఏ సునాయాసంగా విజయం సాధించగలిగింది. మరోవైపు శివసేన (యూబీటీ), ఎన్సీపీ (శరద్ పవార్) పార్టీలు తమ ప్రాభవాన్ని కోల్పోయాయి. ఈ పరిణామం ఉద్ధవ్ థాకరే, శరద్ పవార్‌లకు గట్టి ఎదురు దెబ్బగా భావించవచ్చు. భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాలలో వీరు నిర్వహించబోయే పాత్రపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ ఎన్నికలలో సమర్థవంతమైన వ్యూహాన్ని రూపొందించుకోవడంలో కాంగ్రెస్ పార్టీ, దాని అగ్రనేత రాహుల్ గాంధీ దారుణంగా విఫలమయ్యారు. లోక్‌సభ ఎన్నికలలో ప్రజలు అందించిన విజయాలను శాసనసభ ఎన్నికలలో అందిపుచ్చుకోలేకపోయారు. ఈ ఫలితాలు మహారాష్ట్రలో కాంగ్రెస్ బలహీనతలను బయటపెట్టాయి. ఎన్డీఏకు దీటైన ప్రత్యామ్నాయాన్ని ప్రజల ముందు ఉంచడంలో కూడా ప్రతిపక్ష పార్టీలు విఫలమయ్యాయి.

మిగతా 8లో..

# జారండ్‌లో ఇండియా

- అధికారాన్ని నిలుపుకున్న జేఎంఎం
- బెడిసికొట్టిన బీజేపీ విద్వేష ప్రచారం
- జేఎంఎం నేతృత్వంలోని కూటమికి 56 స్థానాలు
- 24 స్థానాలకే పరిమితమైన ఎన్డీఏ



**రాంచీ:** ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ జారండ్‌లో ఇండియా కూటమి విజయ దుందుభి మోగించింది. శాసనసభలోని మొత్తం 81 స్థానాలలోనూ జేఎంఎం నేతృత్వంలోని ఇండియా కూటమికి 54 సీట్లు లభించాయి. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ 25 స్థానాలకే పరిమితమైంది. ఇతరులు ఒక స్థానంలో విజయం సాధించారు. ఇండియా కూటమిలోని జేఎంఎంకు 34, కాంగ్రెస్‌కు 16, ఆర్జేడీకి 4 స్థానాలు లభించాయి. ఎన్డీఏలో బీజేపీకి 21 సీట్లు దక్కాయి. ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు పట్టం కట్టారు. బంగ్లాదేశ్ చొరబాటుదారుల పేరుతో ముస్లింలను లక్ష్యంగా చేసుకొని బీజేపీ సాగించిన విద్వేష ప్రచారాన్ని వారు తిప్పికొట్టారు. ఆదివాసీలు, ఇతర జారండ్ సమాజాలు ఇండియా కూటమికే జై కొట్టాయి. ముఖ్యమంత్రి మయా సమ్మాన్ యోజన పథకం, విద్యుత్ బిల్లుల బకాయిల రద్దు, వ్యవసాయ రుణాల మాఫీ వంటి నిర్ణయాలు ప్రజలను విశేషంగా ప్రభావితం చేశాయి. మయా సమ్మాన్ యోజన పథకం కింద రాష్ట్రంలోని 18-50 సంవత్సరాల మధ్య వయస్సులైన మహిళలకు ప్రభుత్వం నెలకు వెయ్యి రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. అధికారంలోకి వస్తే ఈ మొత్తాన్ని డిసెంబర్ నుండి రూ.2,500కు పెంచుతానని హామీ ఇచ్చింది. రాష్ట్రంలో 6.6 లక్షల మందికి అందుతున్న సామాజిక భద్రతా పథకాలను 30 లక్షల మందికి విస్తరింపజేయడం కూడా ఇండియా కూటమికి కలిసొచ్చింది. అదీకాక కోవిడ్ కష్టకాలంలో వలస కార్మికులకు హేమంత్ ప్రభుత్వం అన్ని విధాలా బాసటగా నిలిచింది. జారండ్‌లో బంగ్లాదేశ్ చొరబాటుదారుల ప్రవేశంపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చేసిన ప్రచారం బీజేపీకి ఉపకరించకపోగా బెడిసికొట్టింది. ముస్లింలను చొరబాటుదారులుగా అభివర్ణించడం, ఆదివాసీల భూములను దోపిడీ చేయడానికి వారిని మైనారిటీలు వివాహం చేసుకుంటున్నారని ప్రచారం చేయడం వంటి ఎత్తుగడలు విద్వేషాలను రెచ్చగొట్టడానికి, విభజనకే దారితీస్తాయని ప్రజలు అర్థం చేసుకున్నారు. జార□ండ్‌లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీ ప్రచారం విద్వేష పూరితంగా సాగింది. బిజేపీ నేతలు విష ప్రచారం సాగించిన సాంతల్ పరగణాలో కూడా జేఎంఎంకు మంచి విజయాలు లభించాయి. పాత తరం నేతలైన బాబూలాల్ మరాండీ, అర్జున్ ముండాలనే ఇప్పటికీ బీజేపీ ముందు పెట్టుకొని ప్రచారం చేయడం ఆ పార్టీ ఓటమికి కారణమైంది.

# రేవంత్ మాటలను మరాఠాలు నమ్మలేదు



- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని మహారాష్ట్ర ప్రజలు గమనించారు
- మహారాష్ట్ర ఓటమితో మరింత బలహీనపడిన కాంగ్రెస్
- బిజెపి, కాంగ్రెస్‌లకు సొంతంగా ప్రభుత్వాలను ఏర్పాటు చేసే శక్తి లేదు
- రానున్నది ప్రాంతీయ పార్టీల శకం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు చెప్పిన అబద్ధాలకు అక్కడి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. ఇక్కడ ఆరు గ్యారంటీలు అమలు చేయకుండానే అన్ని హామీలు అమలు చేసినట్లు చేసిన ప్రచారానికి మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. తెలంగాణ ప్రజల రూ. 300 కోట్ల సొమ్ముతో పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చి మహారాష్ట్రలో తిమ్మిని బమ్మిని చేద్దామనుకున్న రేవంత్ ఆటలు సాగలేదని అన్నారు. మహారాష్ట్రలో కాం గ్రెస్ ఘోర ఓటమి నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ చురకలు అంటించా రు. తెలంగాణలో ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తామని హామీ ఇచ్చి ఆ హామీని నెరవేర్చకుండానే మహారాష్ట్రలో మహిళలకు రూ. 3000 ఇస్తామని నయవంచన చేసే కుట్రను ప్రజలు గుర్తుపట్టారని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇక్కడి ప్రజలను మోసం చేస్తున్న తీరును మహారాష్ట్ర ప్రజలు గుర్తించారన్నారు. తెలంగాణలో ఏదో పొడిచేశామని రేవంత్ రెడ్డి చేసిన అబద్ధపు ప్రచారాలను మరాఠా ప్రజలు నమ్మలేదని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ప్రచారాలు, ప్రసంగాలు, బ్యాగులు, ఛాపర్లు అన్ని కూడా కాంగ్రెస్‌ను ఘోర ఓటమి నుంచి కాపాడలేకపోయాయని విమర్శించారు. మహారాష్ట్రలో అదానీని గజదొంగగా అభివర్ణించి తెలంగాణలో అదే అదానీతో వ్యాపార, వాణిజ్య సంబంధాలు పెట్టుకున్న విషయాన్ని ప్రజలు గుర్తించారని అన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి పదవికి న్యాయం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రిగా తన ప్రాథమిక కర్తవ్యంపై దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏడాది క్రితం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే పని మీద దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డికి కెటిఆర్ సలహా ఇచ్చారు.

మిగతా 8లో..

## పది రోజులకో పసిబిడ్డ ప్రాణం పోతుంది



2లో..

## అన్ని వర్గాల ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం



6లో..

# ఫార్మా కాదు.. ఇండస్ట్రియల్ పార్కు..

## నా ప్రజలను నేనెందుకు ఇబ్బంది పెడతా..? వామపక్ష పార్టీల నాయకులతో సీఎం రేవంత్‌రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టతనిచ్చారు. అక్కడ ఏర్పాటు చేసేది పారిశ్రామిక కారిడారేనని, ఫార్మాసిటీ కాదని తేల్చి చెప్పారు. కాలుష్య రహిత పరిశ్రమలనే ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి తన బాధ్యత అని, అక్కడి యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే తన ఉద్దేశమని తెలిపారు. “నా సొంత నియోజకవర్గ ప్రజలను నేనెందుకు ఇబ్బంది పెడతాను?” అని ప్రశ్నించారు. శనివారం సచివాలయంలో తనను కలిసిన వామపక్ష పార్టీల నేతలతో సీఎం రేవంత్ పై విధంగా వ్యాఖ్యానించారు. సేకరిస్తున్న భూములకు అందించే పరిహారాన్ని పెంచే అంశాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. లగచర్ల ఘటనలో కుట్ర చేసిన వారిని వదిలి పెట్టబోమన్న సీఎం.. ఈ ఘటనలో రైతులపై నమోదైన కేసుల విషయాన్ని పరిశీలిస్తామన్నారు. కాగా లగచర్ల ఘటన, అనంతర పరిణామాలపై సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు సహా పలువురు వామపక్ష నేతలు సీఎంకు వినతిపత్రం అందించారు. ఇదిలా ఉండగా.. తెలంగాణలో అధికారం చేపట్టి డిసెంబరు 7నాటికి ఏడాది అవుతున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రమంతటా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై శనివారం సాయంత్రం సచివాలయంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విజయోత్సవాల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు ఈ ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలన్నారు.

### 4న పెద్దపల్లిలో సభ..

తొలి ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలతోపాటు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికను ప్రజలకు వివరించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. డిసెంబరు 4న పెద్దపల్లి జిల్లాల్లో యువతతో విజయోత్సవ సభ జరపాలని నిర్ణయించారు. అదే వేదికగా గ్రూప్-4తోపాటు వివిధ పోస్టులకు ఎంపికైన 9వేల మందికి నియామక పత్రాలు అందించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇక డిసెంబరు 7, 8, 9 తేదీల్లో రాష్ట్రమంతటా పండుగ వాతావరణం

మిగతా 8లో..

## మాక్లూర్ మండలంలో పశుగణ కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాక్లూర్ మండలంలో పశుగణన కార్యక్రమం ప్రారంభమైంది భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 21వ పశుగణన కార్యక్రమం నవంబర్ 23 నుండి ఫిబ్రవరి 28 వరకు కొనసాగుతుందని మాక్లూర్ మండల పశు వైద్య డాక్టర్ ఉమామసహెర్, డాక్టర్ కిరణ్ దేశ్ పాండే తెలిపారు. మాక్లోర్ మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో, వాటి అనుబంధ శివారు గ్రామాలలో, గేదెలు,ఆవులు, గొర్రెలు, మేకలు పందులు, కుక్కలు, పిల్లలు, బాతులు, గుర్రాలు, కుందేల్లు, కోళ్ల,సంఖ్యను సేకరించి, అన్ని వివరాలు అదే రోజున, భారత పశుగణన యాప్ ద్వారా ఆన్లైన్లో పొందుపరుస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని సూపర్ వైజర్ ఆధ్వర్యంలో ముగ్గురు ఎన్యుమరేటర్లు ఉంటారని తెలియజేశారు. వారు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తారని తెలియజేశారు. పశుపోషకుల సామాజిక, ఆర్థిక, వివరాలు కూడా సేకరిస్తారని తెలియజేశారు. పశుపోషకులు, జంతువులు కలిగిన వారు, పశుసంవర్ధక శాఖకు సహకరించాలని, మండల పశు వైద్య డాక్టర్ లు కోరారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం







టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

సీఎం చిత్రపటానికి రైతులు, కాంగ్రేస్ నాయకులుపలాభిషేకం చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన సన్నని వడ్లకు బోనస్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి, రైతుల ఖాతాల్లో, గత రెండు, మూడు రోజుల నుంచి బోనస్ సొమ్ము జమ కావడంతో, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మాక్లూర్ కేంద్రం తోపాటు ముల్లంగి గ్రామంలో రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు క్వింటాలుకు రూ.500చొప్పున జమయ్యాయి.దీంతో మాక్లూర్ గ్రామ రైతులు కాంగ్రెస్ నాయకులు, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి , స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకొన్నారు. ఈసందర్భంగా రైతు కాపు కనకయ్య, మాట్లాడుతూ 650 బస్తాలు 40 కిలోలవి కొనుగోలు కేంద్రంలో అమ్మానని దానికి 1లక్ష 30 రూపాయలు క్వింటాలికి 500 చొప్పున నాఖాతాలో జమచేయపడ్డాయాని, సి ఎం రేవంత్ రెడ్డికి, రైతుల నాతరపున ప్రత్యేక కృతజ్ఞతలని అన్నారు. అలాగే గూండ్ల రవి మాట్లాడుతూ, 219 సంచులు కొనుగోలు కేంద్రం ద్వారా అమ్మానని 43 వేల 800 బోనస్ లభించిందని అన్నారు. నిజామాబాద్ ఎఎంసి మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ,ప్రభుత్వం ఇచ్చిన మాటప్రకారం మొన్ననే రుణమాఫీ చేసిందని, కొనుగోలు కేంద్రాలాద్వారా అమ్మిన సన్నరకం వడ్లకు బోనస్ అందిస్తున్నదని అన్నారు. డిసెంబర్లోగా రైతు బరోసా కూడా ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఈయనతోపాటు, మాక్లూర్ సొసైటీ ఛైర్మెన్ బూరోళ్ల అశోక్, మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు రవిప్రకాస్, మాక్లూర్ మాజీ సర్పంచ్ రాజు, హాలీమ్, స్వామి, మర్ల కిషన్,ఆరిఫ్,నరేందర్,బైంసా పాషా, సాయిలు, క్రిష్ణ రావు,పోస్ట్ కిషన్, రత్నాకర్ రావు,రైతులు,తదితరులు ఉన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



రైతులకు బోనస్ ఇవ్వడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ సాలురా మండల కేంద్రంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మంధర్నా రవి మాట్లాడుతూ మొదటినుంచి రైతుల సంక్షేమ ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదని అన్నారు.రైతు రుణమాఫీ పై సన్నాలకు 500 రూపాయల బోనస్ పై విపక్షాలు చేస్తున్న బోగస్ ప్రచారాన్ని రైతులు నమ్మదని ఆయన సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికీ సన్న వడ్లు విక్రయించిన రైతులకు 500 రూపాయల బోనస్ రూపంలో పడిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సాలురా గ్రామ అధ్యక్షులు అల్లే జనార్ధన్,సీనియర్ నాయకులు అల్లే రమేష్,మండల నాయకులు ఖాజాపూర్ అశోక్ ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ ప్రత్యేక ప్లాన్..

బీఎస్ఎన్ఎల్ ఇటీవల అనేక చౌక రీఛార్జ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే ఇవి దేశవ్యాప్తంగా కోట్లాది మంది బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. గత కొన్ని నెలల్లో బీఎస్ఎన్ఎల్ కస్టమర్ల సంఖ్య విపరీతంగా పెరిగింది. దీనికి ప్రధాన కారణం ఇతర టెలికం రీఛార్జ్ ప్లాన్ పెంచడమే. ఇప్పుడు కంపెనీకి 9 కోట్ల మందికి పైగా వినియోగదారులు ఉన్నారు. బీఎస్ఎన్ఎల్ విజయానికి కారణం దీర్ఘ కాల వ్యాలిడిటీతో సరసమైన ప్లాన్‌లు అందిస్తోంది. ఇందులో 130 రోజుల చెల్లుబాటుతో చాలా చౌకైన ప్లాన్ ఉంటుంది. ఈ ప్లాన్ జియో, ఎయిర్‌టెల్ ప్లాన్ల లాగానే అపరిమిత కాలింగ్, డేటా, ఉచిత మెసేజ్ వంటి ప్రయోజనాలను అందిస్తుంది.

# పది రోజులకో పసిబిడ్డ ప్రాణం పోతుంది

- ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరించడం సరికాదు
- తక్షణమే మరణించిన 42 మంది పిల్లల కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల నష్టపరిహారం అందించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్
- నిమ్స్ లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



పది రోజులకో పసిబిడ్డ ప్రాణం పోతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పసి బిడ్డల ప్రాణాలను ప్రాధాన్యతగల అంశంగా స్వీకరించి తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు ఏ ఒక్క పాఠశాలను చూసినా ఏదో ఒక సంఘటన జరిగిన దాఖలాలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల వ్యవస్థ ధ్వంసమైన పరిస్థితి కనిపిస్తోందని స్పష్టం చేశారు. మరణించిన 42 మంది పిల్లల కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజను, ఆమె కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. తరుచూ ఇలాంటి ఘటనలు జరుగుతుండడం చాలా బాధాకరమని అన్నారు. శైలజ ఇంకా కూడా వెంటిలెటర్ పై ఉన్నట్లు తెలియజేశారు. పసిబిడ్డల ప్రాణాలు పోతుంటే ప్రభుత్వం పట్టనట్టు ఉండడం సరికాదని సూచించారు. "ప్రభుత్వం వచ్చి 11 నెలలు అవుతుంది, సగటున నెలకు ముగ్గురు చొప్పున ఇప్పటి వరకు 42 మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బిడ్డలు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆహారం విషతుల్యమయ్యి మరణించారు. సగటున పదిరోజులకు ఒక పసి ప్రాణాన్ని ప్రభుత్వం పొట్టన పెట్టుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని సంక్షేమ శాఖలు కూడా ముఖ్యమంత్రి వద్ద ఉండడం వల్ల సమయం వెచ్చించలేకపోతున్నట్లు కనిపిస్తోందన్నారు. కనీసం పది నిమిషాల సమయాన్ని కేటాయించి సమీక్ష చేస్తే పసి ప్రాణాలను కాపాడే పరిస్థితి ఉంటుందని సూచించారు. నారాయణ పేట హాస్టళ్లో విషతుల్య ఆహారం తినడం కారణంగా పిల్లలు అనారోగ్యం పాలైన తర్వాత ముఖ్యమంత్రి సమీక్ష చేసిన మరునాడే అలాంటి మరో సంఘటన జరగడం ఆందోళనకరమన్నారు. పిల్లలు కూడా ధర్నా చేస్తున్నారని గుర్తు చేశారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదవే పిల్లలు ఐఐటీ, ఐఐఎంకు వెళ్లాలా లేకపోతే ఎవరెస్టు అధిరోహించాలా అన్న ఉన్నతమైన ఆశయాలు, లక్ష్యాలతో వెళ్లిన సందర్భాన్ని తెలంగాణ సమాజం చూసిందని గుర్తు చేశారు.

# విద్యార్థుల మరణాలపై ప్రభుత్వం ఘాటుగా స్పందించాలి

**ర్యాంకుల కోసం ప్రాణాలతో చెలగాటమాడుతున్న కార్పొరేట్ కాలేజీల పై చర్యలు తీసుకోవాలి**

**పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గణేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కార్పొరేట్ కాలేజీల్లో వరుసగా జరుగుతున్న విద్యార్థుల మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా స్పందించాలని డిమాండ్ చేస్తూ పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కారక గణేష్ డిమాండ్ చేశారు. పిడిఎస్యు ఆధ్వర్యంలో కోటగల్లి, ఎన్.ఆర్. భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ కార్పొరేట్ కాలేజీలు ర్యాంకుల కోసం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయన్నారు. ఈరోజు హైదరాబాద్ శ్రీచైతన్య విద్యార్థి కౌశిక్ రాఘవ ఆత్మహత్య చేసుకుని మరణించడానికి కాలేజీ యాజమాన్య ఒత్తిడే కారణమన్నారు. శ్రీ చైతన్య నారాయణ తదితర కార్పొరేట్ కాలేజీలు ర్యాంకుల కోసం విద్యార్థులపై అధిక ఒత్తిడిని కలిగిస్తూ వేధిస్తున్నాయాన్నారు. మార్కులు, ర్యాంకుల కోసం కార్పొరేట్ కాలేజీల వేధింపులను తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో వరుసగా ఈ ఘటనలు జరుగుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే శ్రీచైతన్య కాలేజీ యాజమాన్యంపై క్రిమినల్ ఏసు నమో చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లక్షల కొద్ది ఫీజులు వసూలు చేస్తూ నాణ్యమైన భోజనం, కనీస సౌకర్యాలు కల్పించకుండా కేవలం చదవడం పైనే ఒత్తిడి చేస్తూ విద్యార్థులను మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తల్లిదండ్రులు కూడా మార్కులు ర్యాంకులే ముఖ్యమైనట్టుగా భావిస్తుండడం బాధాకరమన్నారు. విద్యార్థుల్లో చదువుతోపాటు క్రీడలు, మానసిక ఉల్లాసము అవసరమన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ కాలేజీల ఆగడాలను నియంత్రించకపోతే మరిన్ని ఘటనలు జరిగే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న కార్పొరేట్ కాలేజీలల్లో వెంటనే తనిఖీలు చేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలను మూసివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు మహిపాల్, నాయకులు నశీర్, సమీర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని బలోపేతం చేయాలి

**ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలి**

**పివైఎల్, పిఓడబ్ల్యు డిమాండ్, పోస్టర్ల ఆవిష్కరణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వ ఆసుపత్రి బలోపేతం చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ నగరంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యారాణి, యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా మాట్లాడుతూ.., ప్రభుత్వ హాస్పిటల్ లో అన్ని రకాల వైద్య పరీక్ష సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్న డాక్టర్స్, నర్సుల, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఏరియా హాస్పిటల్ లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని, ప్రభుత్వాస్పిటల్స్ లో మౌలిక వసతులు కల్పించి డాక్టర్లకు, నర్సులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఫీజుల దోపిడిని అరికట్టి టెస్టుల మందుల పేర్లతో చేస్తున్న వసూళ్లను నియంత్రించాలనీ, అనవసరమైన ఆపరేషన్ చేయడాన్ని నియంత్రించాలని, ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్కు తరలించే పి.ఆర్.ఓ సిస్టంను, మెడికల్ మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు దయాగ్నొస్టిక్ సెంటర్ లపై ప్రభుత్వం నియంత్రణ ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు లలిత, అమూల్య, యువజన సంఘం డివిజన్ కార్యదర్శి దండు మహేష్ నాయకులు రాజు, మహిళా నాయకులు రజిత, అక్షయ, దేవిక, రాజశ్రీ, నరసవ్వ, బేగం తదితరులు పాల్గొన్నారు.

## చిన్నాపూర్ పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



చిన్నాపూర్ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. మాక్లూర్ మండలం చిన్నాపూర్ పాఠశాలలో, పదవ తరగతి విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం సందర్భంగా ముందుగానే ఇతరక్లాసుల విద్యార్థులకు బోధించుటకై, ప్రిపేరై ఇతర క్లాసులకు క్లుప్తంగా బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ మాట్లాడుతూ, విద్యార్థులకు మంచి భవిష్య ఉండాలని, ఇటువంటివి తోడ్పడుతాయని, ఇలాంటి జ్ఞాపకాలు నెమరేసుకుంటూ ఉన్నత శిఖరాలు చేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపధ్యాలు,ఉపధ్యాయిని ఉపధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## బోధన్‌లో బజాపా నాయకుల సంబరాలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోబీజేపీ ఘన విజయం సాధించడంతో బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం బీజేపీ నాయకులు టపాసులు కాల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ చేపట్టిన సంక్షేమ పథకాలు,ప్రత్యేక చట్టాలే విజయాలను అందిస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, మహిళా మోర్చా అధ్యక్షురాలు అల్లిమెల శ్రీదేవి రాం,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి డ్రాయింగ్ పోటీలకు మధుప్రియ, సాత్విక్

**విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించిన డీఈఓ అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



రాష్ట్రస్థాయి డ్రాయింగ్ పోటీలకు అమ్రాద్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ తెలిపారు. నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఎనర్జీ కన్జర్వేషన్ అనే అంశంపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు మధుప్రియ, సాత్విక్ రాష్ట్రస్థాయి డ్రాయింగ్ పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ప్రోత్సహించిన డ్రాయింగ్ ఉపాధ్యాయులు తర్ల రమేష్ ను, ప్రధానోపాధ్యాయుడు సురేష్ ను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అభినందించారు. సోమవారం జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో జడ్.పి.హెచ్.ఎస్ అమ్రాద్ విద్యార్థులు పాల్గొనడం నిజామాబాద్ జిల్లా విద్యాశాఖకు గర్వకారణం అని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కొనియాడారు. అంతేకాకుండా ఈ విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా రాణించాలని విద్యార్థులను, డ్రాయింగ్ టీచర్ రమేష్ ను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, డ్రాయింగ్ టీచర్ రమేష్, బీసీఈబీ సెక్రటరీ సీతయ్య, విద్యార్థులు మధుప్రియ, సాత్విక్ పాల్గొన్నారు.

TIMES OF VARTHA (24-11-2024)MAAD_times of varha main (13-2).qxd 11/24/2024 6:32 AM Page 3



## కాంగ్రెస్ పార్టీకి మహారాష్ట్రలో పట్టిన గతే తెలంగాణలోనూ

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

### భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహారాష్ట్రలో కాంగ్రెస్ కి పట్టిన గతె తెలంగాణలో కూడా పడుతుందనీ, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలతో ముఖ్యమంత్రి రేవంత్ కు కుర్చీ భయం పట్టుకుందని, మహారాష్ట్ర ప్రభావం తెలంగాణ పై ఉంటుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిఖిల్ సాయి చౌరస్తా లో మహారాష్ట్ర ఫలితాల పై విజయోత్సవ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి మిఠాయి పంచుకొని, టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు కాంగ్రెస్ గ్యారంటీల మోసానికి మరాఠ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. మోదీ నాయకత్వంలో బిజెపితోనే అభివృద్ధి సాధ్యం అని, మరాఠ ప్రజలు మరోసారి డబుల్ ఇంజన్ సర్కార్ ను కోరుకున్నారని హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర ఓటరు మహాశయులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్ రద్దు చేస్తుందన్న అబద్ధపు ప్రచారం చేసి కుట్ర చేసిన కాంగ్రెస్ కు అసెంబ్లీ ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. దీన్ని ఈవీఎంల గోల్ మాల్ జరిగిందని కాంగ్రెస్ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ ప్రచారానికి పోయి ఇజ్జత్ తీసుకున్నాడని అన్నారు. రేవంత్ తిరిగిన ఒక్క స్థానంలో కూడా కాంగ్రెస్ కూటమి గెలవలేదని ఏద్దేవా చేసారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఖచ్చితంగా తెలంగాణపై కూడా ప్రభావం చూపుతాయి అన్నారు. రేవంత్ కు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలతో కుర్చీ భయం పట్టుకుందని అన్నారు. తెలంగాణ మంత్రులందరు ఆలోచనలో పడ్డారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు, హామీలు అమలు చేయకపోతే వచ్చే స్థానిక, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను బొంద పెట్టడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమన్న, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'మహారాష్ట్ర మహోదయుతిదే'



## పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



### బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసేందుకు కలెక్టరేట్ కు వెళ్లారు. అంతకుముందు లత మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ శివారు ప్రాంతాల్లో సర్వే నెంబర్ 168 ప్రభుత్వ స్థలంలో పేదలు గత సంవత్సరం కాలంగా గుడిసెలు వేసుకొని రాత్రి పగలు అక్కడే ఉంటున్నారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ ప్రాంతంలో ఎన్నికల సభ ఏర్పాటు చేసి పేదలు గుడిసెలు వేసుకున్న స్థలం ప్రభుత్వానిది అయితే, ఇంటి స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇక్కడే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతామని వాగ్దానం చేశారని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంవత్సరానికి నియోజకవర్గానికి 3500 వందల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించినందున సర్వే నెంబర్ 168లో పేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మౌనిక, జీజాబాయి, సమంతా, వాణి, ఉషా, పద్మిని, చంద్ర గౌడ్, కిషోర్, రాజేందర్, శ్రీనివాస్, ఇళ్ల స్థలాల పోరాట సభ్యులు పాల్గొన్నారు.

## కమిటేషన్ కోతలను నిలిపివేయాలి

### ట్రెజరీ అధికారికి వినతిపత్రం అందజేసిన పెన్షనర్లు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల పెన్షన్ లో 11 సంవత్సరాలు మూడు నెలలు దాటిన వారికి కమిటేషన్ పేరున కోతలు విధించడాన్ని రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ పక్షాన డిప్యూటీ డైరెక్టర్ జిల్లా ట్రెజరీ అధికారి దశరథ్ కు వినతి పత్రం అందజేశారు. చట్ట విరుద్ధంగా పెన్షనర్ల వద్ద నుండి ప్రభుత్వం ఈ కోతలకు పాల్పడిందని, దీనిని వెంటనే నిలుపుదల చేయాలని పలువురు పెన్షనర్లు తెలంగాణ హైకోర్టు ను ఆశ్రయించగా దీనిపై ఈ నెల 21న తీర్పు వచ్చిందని, ఆ ప్రకారంగా నవంబర్ 24 నుంచి కోతలను నిలుపుచేయాలని ఉత్తర్వులు ఇచ్చినట్లు సంఘం జిల్లా అధ్యక్షులు కె. రామ్మోహన్ రావు తెలిపారు. అదేవిధంగా ఇప్పటివరకు పెన్షనర్ల వద్ద నుండి అక్రమంగా వసూలు చేసిన డబ్బును తిరిగి పెన్షనర్ల ఖాతా లో వేయాలని వారు డిమాండ్ చేశారు. డిటివోను కలసినవారిలో జిల్లా నాయకులు డి. లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, బుచ్చి రాజయ్య, నరేందర్, పుండరీ నీలం రెడ్డి, తదితరులున్నారు.

## ప్రథమ వార్షికోత్సవ విజయవంతానికి సిఆర్పిఎఫ్ జవాన్లు తరలిరావాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ మాజీ కేంద్ర సాయుధ పోలీసు బలగాల సిబ్బంది సంక్షేమ సంఘ ( సిఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, ఎస్ఎస్బి, ఐటిబిపి, అస్సాం రైఫిల్స్) ప్రథమ వార్షికోత్సవాన్ని విజయ వంతం చేయడానికి సీఏపీఎఫ్ జవాన్లు తరలి రావాలని స్టేట్ జనరల్ సెక్రెటరీ మామిళ్ల రాజు తెలిపారు. ఈనెల 24న ఆదివారం హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం ముఖ్య సలహాదారులు వేం నరేందర్ పాల్గొంటారని అన్నారు. రాష్ట్రంలో నివసిస్తున్న మాజీ పారా మిలటరీ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర సాయుధ విశ్రాంతి పోలీసు బలగాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించే గొంతుకై ఉండాలని ఈ ఒక్క అసోసియేషన్ నిర్మించడం జరిగిందన్నారు.

## 100 కోట్లతో ఇంటిగ్రేట్ మాడల్ స్కూల్.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

100 కోట్లతో ఇంటిగ్రేట్ మోడల్ స్కూల్, ఆర్మూర్ నియోజక వర్గం ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డి కృషివల్ల,ఆర్మూర్ నియోజకవర్గానికి మంజూరయ్యిందని, మాక్లూర్ మండల బీజేపీ అధ్యక్షులు రామావత్ సురేష్ నాయక్, మానిక్ బండార్ లో నిర్వహించిన కార్యక్రమంలో అన్నారు.100 కోట్లు ఇంటిగ్రేట్ మోడల్ స్కూల్ వలన, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, బీద విద్యార్థులు మేలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో రామావత్ సురేష్ నాయక్ తోపాటు, బీజెపి జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్, ఆర్మూర్ నియోజకవర్గం అసెంబ్లీ ఒబీసీ మోర్చా అధ్యక్షులు, గంగోని వినోద్, మాజీ ఎంపీటీసీ గోవురు ఒడ్డెన్న,చింతప్రవీన్ రెడ్డి, రాజశేఖర్,శివలాల్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి

### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గైని గంగారం

### మాలల సింహగర్జన పోస్టర్ల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



డిసెంబర్ 1న హైదరాబాద్ లో జరగబోయే మాలల సింహ గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా గైని గంగారాం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ లో జరగనున్న ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి 30 వేల మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పును పునరాలోచించుకునే విధంగా మనమంతా ఐక్యం కావాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వానికి తమ సత్తాను చూపించాలని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వినర్ గైని గంగారాం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కో కన్వినర్లు నీరడి లక్ష్మణ్, కేశపల్లి రవి, సుంకరి మోహన్, పులి జైపాల్ అనంత్, కామారెడ్డి కన్వీనర్ బంగారు సాయిలు, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిద్ధం రాజేందర్, పద్మారావు, నల్ల బాలరాజ్, నగర అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రభంజన్, మాదె శ్రీనివాస్ పాశం కుమార్, దౌలత చెక్కరే, రాంచేందర్ గైక్వాడ్, ఎబినెజర్, సంజీవ్, రాజారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ, మోడల్ స్కూళ్లను తనిఖీ చేసిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



జక్రాన్ పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని, మోడల్ స్కూల్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, ప్లే గ్రౌండ్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. ఉడకబెట్టేందుకు సిద్ధంగా ఉంచిన కోడి గుడ్లను నీటితో నిండి ఉన్న గిన్నెలో వేసి ఏవైనా చెడిపోయినవి ఉన్నాయా అని తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆహార పదార్థాలు, భోజనం వండేందుకు వినియోగించే పదార్థాలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. స్టోర్ రూమ్ లో గోధుమ పిండి, ఇతర ప్యాకెట్లు తెరిచి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వాటిని కలుషితం కాకుండా జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. కల్తీ, నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. విద్యార్థినులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య గురించి ఆరా తీశారు. చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తహశీల్దార్, ఇతర అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహశీల్దార్ కిరణ్మయి తదితరులు ఉన్నారు.

# హామీ ప్రకారం వ్యవసాయ కూలీలకు జీవన భృతి ఇవ్వాలి

### ఏఐపికెఎంఎస్ నాయకులు రాజేశ్వర్..

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి /రెంజల్



రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల్లో భాగంగా వ్యవసాయ కూలీలకు జీవనభృతిగా ఏడాదికి 12వేలు ఇస్తానని హామీ ఇచ్చి 10నెలలు గడుస్తున్నా ఇప్పటికి అమలు చేయడం లేదని వాటిని వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈనెల 20 నుంచి డిసెంబర్ 2వరకు నిర్వహించే నిరసన, ధర్నా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని ఏఐపికెఎంఎస్ రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ పిలుపునిచ్చారు.శనివారం రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో కార్యక్రమానికి సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కూలీద్వార వచ్చే ఆదాయంపై బ్రతికే వ్యవసాయ కూలీలకు, 3ఎకరాల లోపు భూమి కలిగిన రైతులు కూడా కూలీపై ఆధారపడుతున్నారు. వీరందరికి జీవన భృతి ఇవ్వాలి. గీత,చేనేత, బీడి తదితరులకు ఇస్తున్న నెల పెన్షన్ రూ.2000 ల ప్రకారంగా వ్యవసాయ కూలీలకు సం.కి రూ.24000లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి నెలకు రూ.4000/-లు ఇస్తానన్న హామీ ప్రకారం సంవత్సరానికి రూ||48,000/-లు ఇవ్వాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జీవన భృతిని వెంటనే అమలు చేయాలని కోరుతూ నవంబరు 20 నుండి 25 వరకు గ్రామాలలో ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, 26 నుండి 30 వరకు తహసీల్దార్ కార్యాలయాల ముందు, డిసెంబర్ 2న కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు చేయాలని ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ప్రకటన మేరకు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఒడ్డెన్న, మండల కార్యదర్శి షేక్ నసీర్, ఎల్ గంగాధర్, సిద్ధ పోశెట్టి, ఆజన్న,తరుణ్,ఎల్ సాయిలు,చిన్న గంగాధర్, ప్రమీల, మమత, వీరమని, వందన, లింగమణి,తొంటి సాయమ్మ, సరుబాయి,పోసాని తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (24-11-2024)MAAD_times of varha main (13-2).qxd 11/24/2024 6:32 AM Page 4



# ఇందిరమ్మ ఇళ్ల పైలెట్ సర్వేను పరిశీలించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జక్రాన్ పల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పైలెట్ సర్వేను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్ ద్వారా సంబంధిత యాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్క గృహమా తదితర అంశాలను పరిశీలిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేశారు. గ్రామంలో ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారుల నుండి సమాచారం సేకరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. వివరాల నమోదులో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే అధికారుల దృష్టికి తేవాలని, నిర్ణీత గడువులోపు పైలెట్ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.



### ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం పరిశీలన

జక్రాన్పల్లి మండలం మాదాపూర్ గ్రామ పంచాయతీలోని పోలింగ్ బూత్ ను కలెక్టర్ శనివారం సందర్శించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ బూత్ లో రెండవ విడత ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాన్ని నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. ఎంతమంది కొత్త ఓటర్ల పేర్లు నమోదు చేశారు, మరణించిన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించారా తదితర వివరాలను బీ.ఎల్.ఓను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎస్ఆర్ లో భాగంగా ఇంటింటికి తిరిగి ఓటరు నమోదు వివరాలు సేకరించిన సమయంలో కొత్తగా గుర్తించిన ఓటర్లందరి పేర్లు తప్పనిసరిగా జాబితాలో ఉండేలా చూసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేర్లు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఓటరుగా పేరు నమోదు కోసం దరఖాస్తు చేసుకుంటే, అలాంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ జరపాలని, ఇదివరకు వారు ఎక్కడైనా ఓటు హక్కు కలిగి ఉన్నారా అన్నది నిశితంగా పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, జక్రాన్పల్లి తహశీల్దార్ కిరణ్మయి తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాలపై కళాకారుల కళాజాత..



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ఏడాది పూర్తైన సందర్భంగా ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకుని ఎడపల్లి మండలంలో ప్రజాపాలన కళా యాత్రను నిర్వహిస్తున్నారు. ఈమేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం డిసెంబర్ 7వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు,మేజర్ గ్రామ పంచాయతీలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనుంది. ఈ క్రమంలో శనివారం మంగళ్పహాడ్, కుర్నాపల్లి, ఠాణాకలాన్ గ్రామాల్లో కళాజాత బృందం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్,పోశెట్టి, సాయిలు, రాజు, సాయిలు, నర్సయ్య, రవినాయక్, రషీద్, రాజేందర్,మనోజ, మీనాక్షి,సమత, తదితరులు పాల్గొన్నారు.

## 25న హైదరాబాద్ రవీంద్రభారతిలో బీసీల సమరభేరి


టైమ్స్ ఆఫ్ వార్త – పిట్లం



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న బీసీల సమరభేరి కార్యక్రమం కు సంబంధించిన గోడ ప్రతులు, పాంప్లేట్లను జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిట్లం శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశ ఉద్దేశం ఈ నెల 25న బీసీ ల సమరభేరి హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో చేపట్టబోయే బీసీల సమరభేరి సభను బీసీలు బహుజనులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాముని సుదర్శన్ నేత ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా లోని అన్ని గ్రామాల, మండల, నియోజకవర్గాల్లో నుండి అందరు బీసీ నాయకులు పాల్గొనవలసిందిగా కామారెడ్డిలో జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి లోక సంతోష్ నేత, జూక్కల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆకుల లక్ష్మణ్ యాదవ్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాకలి అశోక్ రాజ్ , గూడ నర్సింలు, ఎర్ర రమేష్ ,బన్నీ సాయిలు, మేకల విట్టల్, గుల్ల గోపి, రఘువరన్, సంతోష్ యాదవ్ బీసీ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు గ్రామ కమిటీ నూతన కార్యవర్గానికి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో నూతనంగా ఎన్నికైనటువంటి మాల మహానాడు అధ్యక్షులు బేగరి డాక్టర్ సాయిలువారి కార్యవర్గ సభ్యులు పూలమాలవేసి న అనంతరంఅంబేద్కర్ సంఘం మాలమహానాడు నాయకులు బోర్లం గ్రామఅంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ సాయిలు, గుజ్జరి గంగారాం, మన్నె గంగారాం, పోతురాజు సాయిలు ,జగ్గా ఆనంద్, జి .రంజిత్ లను ఘనంగా సన్మానం చేశారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ జరిగే మాలల ఉద్యమానికి నూతన కార్యవర్గసభ్యులుముందుండాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింలు, జిల్లా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గైని రవి ,దళిత సంగంనాయకులు కొత్తబాద్ సాయిలు, మన్నె చిన్న సాయిలు మన్నె సురేష్ మన్నె చెక్కరి సాయిలు, కొత్తపల్లి సాయిలు, గ్యాంగుల నర్సింలు, దొంతుల నర్సింలు, లింగం లు కోరారు. ఈ కార్యక్రమంలో మాల కుల సంఘం పెద్దలు సంఘ సభ్యులు,తదితరులు,పాల్గొన్నారు.

## జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్‌నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎంసీ చైర్మన్

టైమ్స్ ఆఫ్ వార్త – పిట్లం

పిట్లం నూతన ఏఎంసి చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి శనివారం రోజున జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ కి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మనోజ్ కుమార్ జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్‌కి శాలువాతో సత్కరించారు. తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఎంపీ ఎమ్మెల్యే ఆశీర్వాదంతో మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామని వారు అభిప్రాయపడ్డారు .ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ రామ్ రెడ్డి, శ్రీనివాస్, నోషా నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## లాభాపేక్ష లేకుండా 12 ఏళ్లుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాటుపడ్డా

### వీఎమ్ఆర్ ఫౌండేషన్ ద్వారా 500 స్కూళ్లలో సేవలందిస్తున్నా

### ఏకీకృత సర్వీసు రూల్స్, 317 సమస్య, సిపిఎస్ రద్దు కోసం పోరాడుతా

### పి ఆర్ టి యు ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

12 సంవత్సరాల పాటు పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా ఉంటూ ఉపాధ్యాయుల సమస్యల కోసం ఎటువంటి లాభాపేక్ష లేకుండా పాటుపడ్డానని పి ఆర్ టి యు ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల పిఆర్టియు భవన్లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు విద్యాబోధన చేశానని అన్నారు. అంతేకాకుండా పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే మండలిలో ఉపాధ్యాయుల గొంతుకనవుతానని ఆయన మాటిచ్చారు. అయితే సిద్దిపేట జిల్లాలోని మారుమూల గ్రామ రైతు కుటుంబంలో జన్మించిన వంగ మహేందర్ రెడ్డి ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో సేవలందించానని చెప్పారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు వీఎమ్ ఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి సుమారు 500 పాఠశాలలలో సేవలందిస్తున్నానని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేయడమే కాకుండా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముందున్నానని చెప్పారు. ఈ నేపథ్యంలో 2022లో ఉపాధ్యాయ ఉద్యోగానికి విఆర్ఎస్ తీసుకొని ఎమ్మెల్సీగా పోటీకి సిద్ధపడ్డానన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి శాసనమండలి వేదిక చేసుకొని సమస్యల పరిష్కారానికి పాడుతానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా ప్రధానంగా దీర్ఘకాల ఏకీకృత సర్వీస్ రూల్స్ కోసం, 317 జీవో బాధితుల పక్షాన, సిపిఎస్ విధానం రద్దు కోసం పోరాడతానని తెలిపారు. విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడే వ్యక్తిగా గుర్తించి తనను ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ భట్టాపురం మోహన్ రెడ్డి, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొద్దుటూరు మోహన్ రెడ్డి, కిషన్, రాష్ట్ర అసోసియేట్ నాయకులు మురళి, హైదరాబాద్ పిఆర్టియు ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ హాస్టలల్లో విద్యార్థులపై చలి పంజా..

### ప్రారంభమైన చలి తీవ్రత,కప్పుకోవడానికి రగ్గులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు..

### రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు రగ్గులు,స్వేటర్లు పంపిణి చేయాలి

### ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్


టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : సంక్షేమ వసతి గృహలల్లో విద్యార్థులకు అందించే రగ్గులను రాష్ట్ర ప్రభుత్వం ఇంకా పంపిణి చేయకపోవడంతో విద్యార్థులు చలి బారినపడి తీవ్రఇబ్బందులకు గురవుతున్నారని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వలు మారిన,అధికారులు మారిన సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మాత్రం తిప్పలు తప్పడం లేదని ఆయన అన్నారు. ఒక వైపు సరైన వసతులు లేని అద్దె భవనలలో హాస్టల్ నిర్వహణ కొనసాగుతు ఉంటే వాటికీ సరిఅయిన కిటికీలు,తలుపులు లేకపోవడంతో చలి నుండి విద్యార్థులు నరకాయతన అనుభవిస్తునరాని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రగ్గులను పంపించడంలో అలసత్వం వహించడం వలన విద్యార్థులు రాత్రి సమయంలో ఇబ్బందులకు గురవుతున్నారని,పేద విద్యార్థులంటే రాష్ట్ర ప్రభుత్వనికి చిన్న చూపో లేదా వారికీ ఓటు హక్కు లేదనే కారణమో తెలియదు కానీ విద్యార్థులకు అందించే మౌలిక సదుపాయల కల్పన పట్ల రాష్ట్ర ప్రభుత్వం అలసత్వంపై విద్యార్థుల తల్లీ,తండ్రులుమండిపడుతున్నారని ఆయన అన్నారు.మరియు విద్యార్థులకు 2019 లో నాణ్యత గల రగ్గులను ప్రభుత్వం పంపిణి చేసింది అప్పటి నుండి ఇప్పటి వరకు నాసిరకమైన పలుచని రగ్గులను పంపిణి చేయడం జరిగిందన్నారు. చలి నుండి విద్యార్థులు రక్షణ పొందేందుకు క్వాలిటి కలిగిన రగ్గులతో పాటు స్వేటర్లను పంపిణి చేయాలి మరియు కిటికీలు,డోర్లు లేని పాత బిల్డింగ్ లకు మారమ్మతులు చేయించి విద్యార్థులు చలి బారి నుండి కాపాడేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.మరియు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అధికారులు స్పందించి సకాలంలోవిద్యార్థులకు రగ్గులను పంపిణి చేయాలనీ ఆయన కోరారు.




## బీర్కూర్లో మండల కేంద్రంలో బిజెపి నాయకుల సంబరాలు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో ఫలితాలల్లో ఎన్డీఏ కూటమి 288 స్థానాల్లో పోటీ చేస్తే 218 స్థానాలు కైవసం చేసుకోవడం జరిగింది దాంట్లో బిజెపి 126 , ఏక్నాథ్ షిండే శివసేనా 54 , ఎన్సీపీ 38 స్థానాలు దక్కించుకోవడం జరిగింది ఈ సందర్భంగా బీర్కూర్ మండల కేంద్ర లో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నా బిజెపినాయకులు .ఈసందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు నాగేళ్ల సాయి కిరణ్ మాట్లాడుతూ ఎన్ డి ఐ ఏ కూటమి కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినాఅక్కడమహారాష్ట్ర ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పారు దేశంలో కాంగ్రెస్ కి స్థానం లో లేదు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బీరు గోండ, సాయి బాబా, వడ్ల బస్వరాజు, పండారి, గజేందర్, రమేష్, గంగాధర్, తదితరులు, పాల్గొన్నారు.

## నేడే బాన్సువాడకు గరికపాటి నరసింహారావు రాక..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

ప్రముఖ తెలుగు రచయిత, మహా సహస్ర అవధాని,ఉపన్యాసకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, గరికపాటి నరసింహారావుఆదివారంబాన్సువాడకు సాయంత్రం నాలుగు గంటలకు రానున్నట్లు అయ్యప్ప ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్ అధ్యక్షుడు బే జూ గం శంకర్ గుప్తా గురు స్వామి శనివారం ఒక ప్రకటన పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే కార్యక్రమానికి ఆయన వస్తున్నారని, భక్తులకు ప్రవచనం చెప్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలిరావాలని ప్రజలను ఆయన కోరారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యవర్గ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ



టీయూడబ్ల్యూజేఐజేయు కామారెడ్డి జిల్లా శాఖ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం కామారెడ్డి పట్టణంలోని ఎస్ ఆర్ కె డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా. జాతీయ కౌన్సిల్ సభ్యులు వేణు . రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. ఎస్.ఏ. లతీఫ్ . జిల్లా అధ్యక్షులు రజినీకాంత్ . ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు. పట్నం శెట్టి శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి గంట చందు .. కామారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల కు సంబంధించి ముఖ్యమైన కొన్ని అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.

## విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నసురుల్లాబాద్ ప్రఖండ నూతన కమిటీ నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

హైందవ ధర్మాన్ని , హిందూ సంస్కృతి, సంప్రదాయాలని, దేవాలయాలను, మత మార్పుల నుంచి హిందూ బంధువులను , లవ్ జిహాద్ నుండి హిందూ అమ్మాయిలను, గుడిలను, గోమాతని, భూమాతని, కాపాడతమని హిందూ దేవి, దేవతల జోలికొస్తే సహించమని, హైందవ ధర్మ రక్షక దళాలుగా ఉండి హైందవ ధర్మాన్ని కాపాడాలని, ప్రతి గ్రామంలోపట సత్సంగాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని, విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి తమ్మల కృష్ణ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా త్రి ప్రఖండ సంఘటన మంత్రి వినోద్ కుమార్ , జిల్లా గోరక్షక్ తులసి దాస్ ,పాల్గొనివిశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ బాధ్యతలు ఇవ్వడం జరిగింది .



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
24-11-2024


## టీజీఓ జిల్లా అధ్యక్షులు రాంరెడ్డికి ఘనసన్మానం



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వరంగల్ జిల్లా ముఖ్య కార్యానిర్వహణ అధికారి (సిఈఓ) రాంరెడ్డి తెలంగాణ గెజిటెడ్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మొదటిసారిగా వర్ధన్నపేట మండల పరిషత్ కార్యాలయానికి రావడంతో వర్ధన్నపేట నాలుగో తరగతి ఉద్యోగులు సంఘం సమితి అధ్యక్షులు రవీందర్, ఉపాధ్యక్షులు ప్రభుదాస్, కో ఆప్షన్ మెంబర్ గాయాల సుమన్ లు జెడ్పీ సీఈవో రాంరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సిఈఓ రాంరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల దారికి భూ వితరణ

### దాత మల్లేశంను సన్మానించిన ప్రత్యేక అధికారి విజయ సాగర్

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే దారి లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో పాఠశాలకు వెళ్లేందుకు భూమిని విరాళంగా ఇచ్చి దాతృత్వం చాటుకున్నారు. వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు దారి లేకపోవడంతో కట్ర్యాల-కొత్తపెల్లి రహదారి నుండి పాఠశాలకు కట్ర్యాల గ్రామానికే చెందిన నాంపల్లి మల్లేశం తన సొంత భూమి నుండి వారి తల్లిదండ్రులైన వెంకటమ్మ, వీరమల్లు ల జ్ఞాపకార్థం వారి పేర్ల మీద దారికి భూమిని దానం చేశారు. ఈ సందర్బంగా శనివారం కట్ర్యాల గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బుస్స శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో గ్రామస్తుల సమక్షంలో గ్రామ ప్రత్యేక అధికారి, వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్యలు భూమి దాత అయిన నాంపల్లి మల్లేశంను అభినందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి విజయసాగర్ మాట్లాడుతూ మేము గ్రామ ప్రత్యేక అధికారిగా గ్రామాన్ని సందర్శించినప్పుడు పాఠశాలకు దారి లేదనే విషయం తెలుసుకొని నాంపల్లి మల్లేశంను సంప్రదించి



పాఠశాలకు దారి ఇవ్వవలసిందిగా కోరినట్లు తెలిపారు. వెంటనే స్పందించి తన తల్లిదండ్రుల పేరు మీద దారి ఇస్తానని ముందుకు వచ్చి భూమి దానం చేయడం చాలా సంతోషకరమన్నారు.

గతంలో కూడా గ్రామ అభివృద్ధి పనులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించిన వారిని కూడా అభినందిస్తూ ఇంకా కూడా గ్రామ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్య క్రమంలో దేవాలయ చైర్మన్ కట్ట వెంకటయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి, నాంపల్లి రవీందర్, బండారి సతీష్, ఎండి అక్బర్, దొమ్మటి రాము, ముత్యాల కొమ్మాలు, మహిళా నాయకురాలు తీగల సునీత, బీఆర్ఎస్ నాయకులు తీగల సమ్మయ్య, బైరి కుమారస్వామి, అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పై విశ్వాసంతోనే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపు

### హర్షం వ్యక్తం చేసి సంబరాలు జరుపుకున్న బిజెపి శ్రేణులు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

భారత ప్రధాని నరేంద్ర మోడీ పై విశ్వాసంతో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించిందని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాది తిరుపతి రెడ్డి తెలిపారు. శనివారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో బిజెపి మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి ఆధ్వర్యంలో మహారాష్ట్రలో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, బిజెపి శ్రేణులు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.... మహారాష్ట్ర ప్రజలకు భారతీయ జనతా పార్టీపై, ప్రధాని నరేంద్ర మోడీపై గల విశ్వాసానికి, నమ్మకానికి చిహ్నమే ఈ విజయమని కొనియాడారు. దేశంలోని పెద్ద రాష్ట్రాలలో ఒకటైన మహారాష్ట్రలో విజయం సాధించడం వల్ల దేశవ్యాప్తంగా మోడీ చరిష్మా బలపడింది అనడానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజ్ కుమార్, స్వచ్ఛభారత్ అభియాన్ జిల్లా కన్వీనర్ నాంపల్లి యాకయ్య, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణమూర్తి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు కర్క సోమిరెడ్డి, ఉపాధ్యక్షులు కన్నవేణి దుర్గయ్య,



అదుప రాజు, యువ మోర్చా బాధ్యులు బాబు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణనకు ఆర్ఎస్ఎస్ మద్దతు బీసీ కులాల ఉద్యమానికి విజయం

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు (రిపోర్టర్ గజం శ్రవణ్ )



కులగణనకు ఆర్ఎస్ఎస్ మద్దతు ప్రకటించడం బీసీ కులాల ఉద్యమానికి విజయమని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్ అన్నారు. శు క్రవారం ఆయన మాట్లాడుతూ.. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రిజర్వేన్లను సవరించాలని, అదేవిధంగా కుల జనగణన అవసరం లేదని చెప్పిన బ్రాహ్మణ మనువాద సంస్థ ఆర్ఎస్ఎస్.. కేరళ అసెంబ్లీ ఎన్నికలలో కుల జనగణన జరపడం తథ్యమని, కులగణన చేయకపోతే దేశంలో అన్చితి ఏర్పడుతుందని చెప్పడం గమనార్హమన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కుల జనగణన జరగాలని, 50% రిజర్వేషన్ల సీలింగ్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీప్రభుత్వం సుప్రీంకోర్టులో కులగణన జరిగే ప్రసక్తే లేదగా.. ఆర్? ఎస్?ఎస్? నాయకులు మాత్రం కులగణన జరపాలని ప్రకటించడం బీసీ కులాల ఉద్యమానికి విజయమన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్నా దేశవ్యాప్తంగా ఓబీసీ కులాల జనాభా లెక్కలు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. 2014 కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిజెపి కులగణన చేపట్టాలని పార్లమెంట్ లో ఆందోళన నిర్వహించినట్లు ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా తెలంగాణలో కాంగ్రెస్? ప్రభుత్వం కులగణన చేపట్టడం హర్షనీయన్నారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయడానికి ముందుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. దేశవ్యాప్తంగా కుల జనగణన చేపట్టి, 50% రిజర్వేషన్ల సీలింగ్ విధానాన్ని ఎత్తివేయలని బిజెపి ప్రభుత్వాన్ని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్ డిమాండ్ చేశారు.

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి మాట్లాడుతూ.... ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గురుకుల పాఠశాలల సెక్రటరీగా పనిచేసి ఎంతోమంది పేద విద్యార్థులను ముందు తీసుకుపోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా పేద విద్యార్థులు సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, పిహెచ్ డి స్కాలర్లుగా ఉన్నత స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. అదేవిధంగా పేద విద్యార్థులైన ఆనంద్, పూర్ణలు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడంలో ఎంతో శిక్షణ ఇచ్చి ప్రోత్సహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఆత్మ చైర్మన్ గోపాలరావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నూనె భిక్షపతి, కౌన్సిలర్లు తోటకూరి రాజమణి, బానోత్ అనిత శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సిలివేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, పొనుగోటి భాస్కర్ రావు, గొడిశాల శ్రీను, ఏరుకొండ వేణు గోపాలరావు, పొనుగోటి చందర్ రావు, పస్తం రాజు, ఐత ఎల్లయ్య, మన్నూరి సోము, పిట్టల రాజు, మరుపట్ల వేణు, మారపెల్లి వంశీ, మరుపట్ల మస్తాన్, గజ్జెల నవీన్, గడ్డం అశోక్, మల్లెపాక అశోక్, పడిశాల సతీష్, కంజర్ల మహేశ్, గబ్బెట బాబు, తాటికాయల సురేష్, కొమురయ్య, ఎలికట్టె యాకయ్య, ఆబర్ల సాయిలు, జాగిల్ల వీరస్వామి, తాండ్ర రాజేందర్, దుప్పెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ఆవరణలో గులాబి మొక్కలు నాటిన

### భువనగిరి మండల టి ఆర్ టి యు అధ్యక్షులు మంగళపల్లి సురేంద్రమోహన్



టైమ్స్ అఫ్ వార్త - భువనగిరి రిపోర్టర్ గజం శ్రవణ్

భువనగిరి మండల టి ఆర్ టి యు అధ్యక్షులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనాజిపురం ఉపాధ్యాయులు మంగళపల్లి సురేంద్రమోహన్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు కమిటీ ఉపాధ్యాయులు, గులాబీ మొక్కలను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలు పాఠశాలల పూర్వ విద్యార్థులు సోషల్ మీడియా ద్వారా విద్యతోపాటు విద్యార్థులు ఎలా బతకాలో ఎలా బతకకూడదు నేర్పిన మా గురువు మాకు చదువు తో పాటు మాకు జీవితంలో ఎన్నో తీపి జ్ఞాపకాలు గుర్తు కు ఉన్నాయని అన్నారు మా గ్రామంలో ఎంతోమందికి ఎన్నో రకాల సేవలు అందించిన మా గురువర్యులు సురేంద్రమోహన్ సార్ జన్మదిన శుభాకాంక్షలు అని పోస్టులు పెట్టారు పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు, భువనగిరి మండల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల సభ్యులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## స్వేరోస్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దివాస్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



టైమ్స్ఆఫ్ వార్త-పర్వతగిరి:

పర్వతగిరి మండలంలోని కొంకపాక ఉన్నత పాఠశాలలో స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి, కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ భిక్షపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వేరో నాయకులు కొంకపాక ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, పాఠశాల లైబ్రరీకి కొన్ని పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ లింగారెడ్డి, హెచ్ఎం భిక్షపతి మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. స్వేరోస్ వరంగల్ జిల్లా నాయకులు గారే జయరాజ్ కందికట్ల ప్రవీణ్ లు మాట్లాడుతూ.. పేదరికాన్ని జయించాలంటే చదువు ఒకటే ఆయుధమని అన్నారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులను కుల, మతాలకు అతీతంగా ఉన్నత స్థాయిలో నిలపడమే స్వేరో నెట్వర్క్ యొక్క లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంకపాక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వేరోస్ వరంగల్ జిల్లా నాయకులు భూక్యా ప్రవీణ్, బానోత్ రమేష్, ఎద్దు రాహుల్, మండల నాయకులు డి.సంతోష్, డి.సిద్దార్థ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎలక్ట్రోల్ అబ్జర్వర్ అయేషా

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

సంక్షిప్త సవరణ-2025 లో భాగంగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో ఎలెక్ట్రోల్ అబ్జర్వర్ ఐఏఎస్ ఆయేషా మస్రత్ ఖానం ఓటరు నమోదు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. శనివారం వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామ బూత్ నెంబర్ 228, 229 లను ఆమె పరిశీలించారు. ఈ సందర్బంగా బిఎల్ఓ ల యొక్క రిజిస్టరులను తనిఖీ చేసి, తగు సూచనలు చేశారు. కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ విజయ సాగర్, ఆర్ఐ ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్‌లో ఘనంగా ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



టైమ్స్ అఫ్ వార్త - మునుగోడు (రిపోర్టర్ గజం శ్రవణ్ )

భారత రాష్ట్ర సమితి నాయకులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను మునుగోడు నియోజకవర్గ నాయకులు ఘనంగా జరిపారు. చౌటుప్పల్ పట్టణంలోని స్థానిక బస్టాండ్ మైదానం లో ఆందోజు శంకరా చారి ఆద్వర్యంలో చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ హాజరై కేకు కట్ చేసి ప్యాక్స్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి తినిపించారు . తదుపరి రక్తదాన శిబిరం ప్రారంభించి మొదటగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు డిల్లి. మాధవరెడ్డి రక్త దానం చేసారు. రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ , స్థానిక మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ తాడురి పరమేష్, మల్లారెడ్డి గూడెం సర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ ఎస్వీ ఇన్చార్జి నలపరాజు రమేష్, తెలంగాణ ఉద్యమనాయకులు శ్రీరాముల నరసింహ, నీళ్ళ లింగుస్వామి, రఘు గౌడ్, చంద్రశేఖర్ మరియు పెద్దఎత్తున స్థానిక యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పల్లె రవికుమార్ మాట్లాడుతూ డా. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గొప్ప దార్శనిక నాయకులని,కెసిఅర్ పాలనలో పేద బిడ్డల కు గొప్ప విద్యను, ఉద్యగాలను, అవకాశాలను కల్పించడంలో గొప్ప పాత్ర పోషించారని కొనియాడారు. చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉన్నత పాత్రను పోషించబోతున్నారని జోస్యం చెప్పారు. అందోజు శంకరా చారి మాట్లాడుతూ ఆర్ ఎస్పీ మునుగోడు ఉపఎన్నిక ద్వారా ప్రత్యేక అనుభందం ఉన్నదని, ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో కెసిఅర్ కేటీఆర్ నాయకత్వం లో ప్రభుత్వ అసమర్థ పాలనపై క్రియాశీలక ఉద్యమాలను చేయటంలో గొప్ప పాత్ర పోషిస్తున్నారని, త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతతో దిగిపోయి కెసిఅర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. జిల్లా బిఆర్ ఎస్ నాయకులు పూదరీ సైదులు మాట్లాడుతూ రానున్న ప్రభుత్వంలో డా. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారు ఉప ముఖ్యమంత్రి గా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికై పనిచేస్తారని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచుల, ఎంపీటీసీ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు నర్రా నిర్మల, పోకల ఎలిజబెత్, వేముడాల రాణి, అంజన్ కుమార్, పుదారు కృష్ణ, చిలకరాజు శివ, నాగేంద్రబాబు, కదారీ సైదులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (24-11-2024)MAAD_times of varha main (13-2).qxd 11/24/2024 6:32 AM Page 6



# వాయనాడ్‌లో ప్రియాంక గాంధీ విజయం ప్రజల విశ్వాసం యొక్క విజయం..

### ప్రియాంక గాంధీ రాజకీయ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి..

### ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం. యుగంధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



చారిత్రాత్మక ఎన్నికల విజయంలో ప్రియాంక గాంధీ వాద్రా వయనాడ్ నియోజకవర్గం నుండి పార్లమెంటు సభ్యురాలుగా ఎన్నికయ్యారని, ఇది ఆమె రాజకీయ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రియాంక గాంధీ విజయం, సాంస్కృతిక వారసత్వం, విభిన్న సమాజానికి ప్రసిద్ధి చెందిన వాయనాడ్ ప్రజలు ఆమెపై ఉంచిన విశ్వాసం, విశ్వాసాన్ని సూచిస్తుందని గుర్తు చేశారు.భారీ మెజారిటీతో ఈ కీలకమైన ఎన్నికల పోటీలో ప్రియాంక గాంధీ సాధించిన విజయం, ఆమె నాయకత్వంలోని ప్రతిధ్వనిని, కేరళ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ఆమె నిబద్ధతను హైలైట్ చేస్తుందని తెలిపారు. ఆమె విజయం ప్రతి పౌరుడి సంక్షేమంపై దృష్టి సారించే ప్రగతిశీల, సమ్మిళిత రాజకీయాలకు పెద్ద మద్దతును ప్రతిబింబిస్తుందని, ముఖ్యంగా విద్య, ఆరోగ్య సంరక్షణ, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ స్థిరత్వం వంటి రంగాలలో తన ప్రచారంలో ప్రియాంక గాంధీ యువత సాధికారత, ఉద్యోగ కల్పన సామాజిక న్యాయం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారని గుర్తు చేశారు. వయనాడ్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడానికి, జాతీయ పురోగతి నుండి స్థానిక సమాజాలు ప్రయోజనం పొందేలా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ఆమె వాదించారని తెలిపారు. మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని, పార్లమెంటులో వారి వాణిని వినిపించేలా చూస్తానని ఆమె ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు.తన విజయం తర్వాత ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, వయనాడ్ ప్రజలు తమకు అఖండమైన మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అంకితభావం, పారదర్శకత మరియు అభిరుచితో వారికి సేవ చేయాలనే తన నిబద్ధతను ఆమె పునరుద్ఘాటించారని తెలిపారు. విజయం తనది మాత్రమే కాదని, మార్పు, పురోగతి, సమానత్వంపై నమ్మకం ఉన్న ప్రతి వ్యక్తికి ఇది విజయం, వాయనాడ్ ప్రజల అభివృద్ధి, సాధికారత కోసం ఆమె పోరాడుతూనే ఉంటదని ఆమె అన్నట్లు తెలిపారు. వయనాడ్‌లో ప్రియాంక గాంధీ విజయం కేరళలో కాంగ్రెస్ పార్టీ యొక్క బలమైన ఉనికిని బలోపేతం చేయడం, భారతదేశంలోని దక్షిణ ప్రాంతంలో పార్టీ యొక్క పెరుగుతున్న ప్రాబల్యానికి సంకేతమని తెలిపారు. ఇది రాష్ట్ర రాజకీయ దృశ్యంలో ఒక ముఖ్యమైన అధ్యాయాన్ని కూడా సూచిస్తుందని, భారత రాజకీయాల భవిష్యత్తును రూపొందించడంలో ప్రియాంక గాంధీ కీలక పాత్ర పోషిస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. వాయనాడ్ ప్రజలు ఈ విజయాన్ని జరుపుకుంటున్న సమయంలో ప్రియాంక గాంధీ ఇప్పుడు పార్లమెంటులో తన కొత్త పాత్రను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారని, ఇక్కడ ఆమె తన నియోజకవర్గాల ఆందోళనలను సమర్థవంతంగా పరిష్కరించేలా చూసుకుంటూనే దేశాభివృద్ధికి అర్థవంతంగా దోహదపడాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

# కూకట్ పల్లిలో అంబరాన్ని అంటిన బీజేపీ సంబరాలు..

### మహారాష్ట్ర ఎన్నికల్లో మరోసారి ఎన్.డి.ఎ మహాయుతి కుటమి ఘనవిజయం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



అంబరాన్ని అంటిన బీజేపీ సంబరాలు మహారాష్ట్ర ఎన్నికల్లో మరోసారి ఎన్.డి.ఎ మహాయుతి కుటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా కూకట్ పల్లీ బీజేపీ నాయకుల సంబరాలు అంబరాన్నంటాయి, కూకట్ పల్లి డివిజన్ లోని వడ్డేపల్లి రాజేశ్వరరావు బీజేపీ క్యాంపు కార్యాలయం వద్దకు బీజేపీ నాయకులు అందరూ పెద్దసంఖ్యలో చేర్కొని టపాసులు కాల్చి స్వీట్లు తినిపించారు మరాఠా ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వంపై నమ్మకంతో బిజెపి కూటమినీ గెలిపించారు, ప్రజల నమ్మకాన్ని మహాయుతి కూటమి కాపాడుతుందని 'భటెన్జ్ తో కటెంగే' "విభజించబడితే అంతం అవుతం" కలిసి ఉంటేనే కలదు సుఖము అన్న బీజేపీనీ మరాఠా ప్రజలు నమ్మి గెలిపించారు అని బీజేపీ నాయకులు తెలియజేశారు , ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓ.బి.సి మోర్చ నాయకులు శ్రీనివాస్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, యువ నాయకులు దుర్గాప్రసాద్ రావు, దినేష్, శంకర్ రెడ్డి,విశాల్,సంతోష్, రాఘవేందర్,సాయి స్వామి, యోగి స్వామి, శేఖర్ రావు,భారత్,నరేష్,రాజు, రవి తదితరులు పాల్గొన్నారు...

# జన సైనికుడు స్వర్ణపురి మహేష్‌ని అభినందించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గంలో 9వ ఫేస్ రోడ్డులో కరోనా సమయము నుండి ప్రతి శనివారం మధ్యాహ్నం (సుమారు నాలుగు సంవత్సరాలుగా ) జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ పేరున అన్నదాన కార్యక్రమం చేస్తున్న మహేష్ ని కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ సేవా దృక్పథం తో నాలుగు సంవత్సరాలుగా ప్రతి శనివారం పేదలకు డొక్కా సీతమ్మ పేరు మీద అన్నదాన కార్యక్రమము చేస్తూ ఒక్క పూట ఆకలి తీరుస్తున్న మహేష్ వారి మిత్ర బృందం నకు అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో నేటి యువత ఉద్యోగ వ్యాపార రూపంలో అభివృద్ధి చెందుతూ అవసరమైన వారికి సేవాభావంతో సహాయ సహకారాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్ ,గడ్డం వీర, పసుపులేటి ప్రసాద్ ,అంజి ,శిరీష, రమేష్ ,శంకర్రావు ,చాంద్ భాషా, రామకృష్ణ, సాయిరాం చౌదరి, వంశీ, బాలు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన యూత్ కాంగ్రెస్ నేత యాకాంతం

### ఝూరండ్ లో ఫలించిన భట్టి వ్యూహం

### యువజన కాంగ్రెస్ నాయకుల్లో నూతనోత్సాహం..

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



కేరళ లోని వయనాడ్ పార్లమెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల వర్ధన్నపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం కుల్ల యాకాంతం ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరంగేట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజారిటీ తో విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరోమారు నిరూపితం అయిందన్నారు. ఝూరండ్‌లో తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్ర మార్క రాజకీయ హ్యూహ రచన సైతం ఫలించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి న్యాయ బద్ధంగా గెలవలేదని ఆరోపించారు. దీనికి నిదర్శనమే ఎంతో విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటంతో తెలుస్తుందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు గాంధీ కుటుంబంతోనే సాధ్యమని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంకా గాంధీకి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరఫున యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# డిజిటల్ మీడియా ప్రీమియర్ లీగ్ పోస్టర్ ఆవిష్కరించిన ఎంపి రవిచంద్ర



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర డిజిటల్ మీడియా ప్రీమియర్ లీగ్ పోస్టర్ ఆవిష్కరించారు. పలు యూట్యూబ్ ఛానెల్స్ లెట్స్ సెలెబ్రేట్ క్రికెట్ పేరుతో ఈ క్రికెట్ లీగ్ నిర్వహిస్తున్నాయి. హైదరాబాద్ యూసుఫ్ గూడ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఈనెల 24వ తేదీ ఆదివారం సాయంత్రం 7గంటలకు ప్రారంభమవుతాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఎంపీ రవిచంద్రను సిగ్నేచర్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ మహేందర్, జర్నలిస్టులు అంజలి, వినయ్, ఉపేందర్ లు ఆహ్వానించారు.

# అన్నారం గ్రామంలో కౌలు రైతు గోస


### తుంగతుర్తి ఎమ్మార్వో దయానంద్ కు మొరపెట్టుకున్న రైతు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలోని ఐకెపి కేంద్రంలో గత 20 రోజుల నుండి ధాన్యం ఆరబోసి మ్యాచర్ వచ్చే విధంగా చేసినప్పటికీ మా ధాన్యం కుప్పలను ఐకెపి కేంద్రం వారు కాంటాలు వేసి మిల్లువద్దకు వెళ్లిన తర్వాత మ్యాచర్ తగ్గిందని వడ్లు బాగాలేవని బస్తాకు రెండు కిలోలు కటింగ్ పెట్టడం లేదా లోడ్ రిటన్ పంపుతాననిచెప్పడం ఆ మిల్లు వద్ద కు నేను నా ఒడ్లు పంపిస్తే దిగుమతి కాల్లేవని ఐకెపి కేంద్ర వాళ్లు చెడంతో ఇదేమి కర్మ నేను కౌలు రైతును నేను పండించిన పంట లోనే ఒక కింటాకు రెండు నుండి మూడు కేజీలు కట్ చేసే వరకు నాకు 16 నుంచి 20 క్వింటాల ధాన్యం కట్ చేస్తున్నారని తుంగతుర్తి తాసిల్దార్ కు విన్నవించుకోవడం జరిగింది. నాకు పండేది కొద్దిగా అందులో కోత భారీగా విధించడంతో నాకు నష్టం వాటిల్లుతుందని మొర పెట్టుకోవడం జరిగింది. ఇలా రైతులను అక్కడ ఉన్న మిల్లర్లు చాలా అన్యాయం చేస్తున్నారని మొర పెట్టుకోవడం జరిగింది. ఇకపోతే ఇక్కడ ఉన్న ఐకేపీ కేంద్రాల వారు మ్యాచరు వచ్చినంక కాంటాలు వేసుకోవడం ఆ తదుపరి అన్ని ఆన్లైన్లో కొట్టే మిల్లు వాళ్లకు ఇవ్వడం జరుగుతుంది అక్కడికి వెళ్ళినాక మా ధాన్యం బాగాలేదని కిరికిరి పెట్టి మా ధాన్యం బస్తాలను రిటర్న్ తీసుకుపోమని అనడంతో ఇక మేము ఎవరికీ చెప్పుకోవాలి ఆ కౌలు రైతు ఆవేదనను చూసి అక్కడ ఉన్న రైతులంతా గగ్గోలు పెట్టారు ఇలా జరుగుతున్నప్పటికీ మండల అధికారులతో ఏమి తెలవనట్లు ఉండడంతో జిల్లా అధికారులు కూడా స్పందించకపోవడం రైతులకు చాలా మోసం జరుగుతుందని ఆ కవులు రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,తక్షణమే ఇప్పటికైనా రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.. తక్షణమే అన్నారం గ్రామం వద్ద ఐకెపి కేంద్రంలో పోసిన రైతులందరూ తాసిల్దారును సంప్రదించడం జరిగింది నేను సమగ్ర దర్యాప్తు చేసి వారిపై చర్యలు తీసుకుంటున్నానే తెలిపారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎం.జె.పి. ఐనవోలు క్రీడాకారుడు సహర్ష్



టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:

రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాలకు చెందిన విద్యార్థి సాహర్ష్ ఎంపికయ్యారు. గత నెల 17వ తేదీన హన్మకొండ జిల్లాలోని జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో అండర్ 14 సాఫ్ట్ బాల్ ఎంపికలు జరుగగా ఐనవోలు మండల కేంద్రంలోని ఎం.జె.పి. ఐనవోలు పాఠశాల నుండి ముగ్గురు క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో సహర్ష్ ఉత్తమ ప్రతిభ కనబరిచిహహన్మకొండ జిల్లా జట్టులో స్థానం సంపాదించుకున్నాడు. ఈ నెల 24వ తేదీన మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. దీనికి గాను పాఠశాల ప్రిన్సిపాల్ తిరునగిరి శ్రీలత, క్రీడాకారుణ్ణి అభినందిస్తూ పాఠశాలకి, జిల్లాకి మంచి పేరు తేవాలని తెలిపారు. ఉపాధ్యాయ బృందం క్రీడాకారులను, వ్యాయామ ఉపాధ్యాయుడు సందీప్ ని అభినందించారు.

# సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ పక్కాగా నిర్వహించాలి

### వర్ధన్నపేట ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటాను జాగ్రత్తగా పక్కాగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ సత్య శారద శనివారం వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 30 లోగా డాటా ఎంట్రీ పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, సిపిఓ గోవిందా రాజన్, వర్ధన్నపేట తహసిల్దార్ విజయ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, ఈడీఎం రాజకుమార్ లు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడొద్దు : వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లోని జి.ఎస్.ఆర్ నగర్లో సీసీ రోడ్ల కొరకు నిధులు మంజూరై నిర్మాణ పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో కూడా జి.ఎస్.ఆర్ నగర్ కాలనీకి రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీరు, వీధి దీపాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించామని గుర్తుచేశారు. ఇప్పుడు నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా అతిత్వరలో మొదలుపెడతారని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేష్ గౌడ్, సాయి ప్రభాకర్, సాదిక్, రవీందర్, శ్రీధర్, నవీన్, ఏ.ఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం

### పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్

### చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

టైమ్స్ఆఫ్ వార్త-హనుమకొండ:

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయంలో కాజీపేట మండల పరిధిలోని 44, 45, 46, 64 డివిజన్లకు చెందిన పలు గ్రామాల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులు 42 మందికి సుమారు రూ.42 లక్షల 4వేల 872 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం కాజీపేట మండల పరిధిలోని అనారోగ్యానికి గురి అయి ఆసుపత్రిలో చికిత్స పొందిన 14 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన సుమారు రూ.5 లక్షల 10 వేల రూపాయల విలువ గల చెక్కులను అందించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ... పేద ప్రజలకు వరంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం నిలుస్తుందని తెలిపారు. ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. కాజీపేట మండల పరిధిలోని భూముల కబ్జాకు ఎవరు పాల్పడిన తమ పార్టీ నాయకులైన, ఎవరైనా కానీ ఊరుకునే ప్రసక్తే లేదని, కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అదేవిదంగా నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్యను తమకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మెట్టుగుట్ట ఛైర్మన్ పైడిపాల రఘుచంధర్, జిల్లా నాయకులు కర్ర



హరీష్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు రాజారపు స్వామి, జక్కుల సదానందం, సదానందం, వస్కుల నాగరాజు, కుర్ల మోహన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ బైరి లింగమూర్తి, వస్కుల శంకర్, మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ కృష్ణ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
24-11-2024
7

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం

### పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి, నిజాంపేట్ రోడ్ లోని వర్టెక్స్ ప్రీమియో గేటెడ్ కమ్యూనిటీలో తిరుమల డిజిటల్స్ తార విష్ణువర్ధన్ రెడ్డి, తార హరి శంకర్ రెడ్డి, గురుస్వాముల మహా పడిపూజ బంధకవి బి.వి రమణ గురుస్వామి కరకమాలములచే నిర్వహించిన మహోత్సవంలో వారి ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి మహాపడి పూజలో పాల్గొన్నారు, బీ.వీ రమణ గురుస్వామి భజన పాటలతో భక్తులందరూ అయ్యప్ప స్వామి నామస్మరణతో చేశారు, అనంతరం పడిపూజ కార్యక్రమానికి విచ్చేసినటువంటి స్వాములందరికి అల్పాహారమును ప్రసాదించారు...

## జారండ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం..

### తెలంగాణ కాంగ్రెస్ నాయకుల్లో ఉత్సాహం నింపింది.. బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జారండ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పై తెలంగాణ కాంగ్రెస్ నాయకుల్లో ఉత్సాహం నింపింది కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల నగర్ లోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో శనివారం జార౦డ్ లో పార్టీ విజయానికి, పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ కేరళలోని వయనాడ్ లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచిపెట్టారు బాణాసంచా కాల్చారు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ సోనియా గాంధీ నాయకత్వం రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, సంజీవ, తూము మనోజ్, రాజేందర్ ,శివ చౌదరి, అరుణ్, నయీమ్, నరేందర్, రమణ, బాలరాజు , సతీష్ గౌడ్,మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా పడిపూజలు

### పాల్గొన్న బిఆర్ఎస్ భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం అయ్యప్ప పడిపూజలు ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో మాజీ భువనగిరి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాతలు, చెన్న స్వాతి మహేష్ , కరిపే మనీష్ ఇంకొల్లు సురేందర్ స్వామి, ఆర్ నరేంద్ర శర్మ మరియు శ్రీ నిరాకర్ సాహు పంతులతో పాటు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కొలుపుల అమర్, తుమ్మల పాండు , మండల పార్టీ అధ్యక్షులు పాండు. అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం గురు స్వామి, శ్యాంసుందర్ ఘటాని,చీకటిమల్ల రాములు, పాలకుర్తి వేణుమాధవ్, గాదె శ్రీనివాస్, జిడిగం లక్ష్మయ్య, బచ్చు నరేందర్ శ్రీనన్న, ఉపేష్ నామోజు, తదితరులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో 600 మంది అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## ఎంపీ చామలని కలిసిన మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, దొంగరి గోవర్ధన్, నాగం సుధాకర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



భువనగిరి పార్లమెంటు సభ్యులు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ తన నివాసంలో తిరుమలగిరి, తుంగతుర్తి, నూతనకల్, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, దొంగరి గోవర్ధన్, నాగం సుధాకర్ రెడ్డి, లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మీ మండలాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అభివృద్ధిలో భాగస్వాములై ప్రజలకు అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను కాపాడుకోవాలని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.

# క్రీడలకు దివ్యాంగత్వం అడ్డురాదు..

# క్రీడల వల్ల దేహారుద్యం పెంపొందుతుంది

### యాదాద్రి భువనగిరి జిల్లా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ గంగాధర్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి




క్రీడలలో పాల్గొనేందుకు దివ్యాంగత్వం అడ్డ రాదని, క్రీడలను అలవర్చుకోవడం వల్ల దేహారుద్యం పెంపొందుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ గంగాధర్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఇందులో భాగంగా 10 నుండి 17 సంవత్సరంలో లోపు బాల బాలికలకు 18 నుండి 54 సంవత్సరాల దివ్యాంగులైన స్త్రీ పురుషలకు పరుగుల పోటీ చెస్ క్యారమ్స్, షాట్ పుట్ మొదలైన ఆటల పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె.గంగాధర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు ఎవరికంటే ఏమి తక్కువ కాదన్నారు. గత ఒలంపిక్స్ క్రీడల్లో పాల్గొని స్వర్ణ పథకాలను సాధించతం. సాధారణ విషయం కాదన్నారు. 2028 సంవత్సరలో జరిగిన ఒలంపిక్స్ క్రీడల్లో దివ్యాంగులు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి. రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయి వరకు ఎదిగి అనంతరం అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని స్వర్ణ పథకాలను సాధించుకున్నారని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు, మహిళ ఫిష్ వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ జిల్లా అధికారి మాట్లాడుతూ వైకల్యం గల వ్యక్తులకు క్రీడలలో విస్తృతంగా పాల్గొనేలా ప్రోత్స హించుటకు గాను ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. అంగ వైకల్యం గల వ్యక్తులందరిలో దాగివున్న ప్రతిభను, సామర్థ్యాన్ని. నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలు సహకరిస్తాయని వివరించారు. జిల్లా యువజనలు,క్రీడల అభివృద్ధి అధికారి శ్రీ ధనుంజయ మాట్లాడుతూ ఆటలాడటం వల్ల మానసిక ప్రశాంతత దేహదారుఢ్యం పెంపొందుతాయని .క్రీడలకు వికలాంగత్వం అడ్డురాదని అందుకుగాను ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో పాల్గొంటూ మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పాపి రెడ్డి, శ్రీమతి ఏస్ శైలజ సిడిపిఓ. భువనగిరి. ప్రభుత్వ హై స్కూల్ హెడ్మాస్టర్ రవికుమార్, జిల్లా సంక్షేమ కార్యాలయ సూపర్నెంట్ శ్రీమతి జీ శశికళ దివ్యాంగ సంఘాలు, కమిటీ మెంబర్లు. జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది 8మంది పీఈటీలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. శనివారం చిన్నగూడూరు మండలం విస్సంపల్లి,గుండంరాజుపల్లి, జయ్యారం,చిన్నగూడూరు లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మరిపెడ పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూ 2320 మద్దతు ధర ఇచ్చి బోనస్ గా సన్నాళ్లకు 500 రూపాయలు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో చాలా నిర్లక్ష్యం వహించిందని కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా మూడు నెలల వరకు డబ్బులు ఇవ్వక రైతులు చాలా ఇబ్బంది పడ్డారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కొనుగోలు చేసిన మూడు రోజుల్లోనే డబ్బులు వారి ఖాతాలో జమవుతాయని అన్నారు. ఈ సంవత్సరం ఎన్నడూ లేని విధంగా దేశ చరిత్రలోనే కాలేశ్వరం నీళ్లు లేకపోయినా తెలంగాణలో కోటి 60 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి అయిందని అన్నారు.రైతులు నష్టపోకుండా సన్నాలకు బోనస్ ఇస్తుందని బోనస్ కూడా వారంరోజుల్లో వారి అకౌంట్ లో జమవుతాయని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం లోపే 53 వేల ఉద్యోగాలు ఇచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటుందన్నారు. ప్రభుత్వం మన గురించి ఆలోచిస్తుందని మంచి ఆలోచనతో ముందుకు పోతా ఉందని ఈ ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యుగంధర్ రెడ్డి,మూల మురళీధర్ రెడ్డి, వల్లూరి కృష్ణారెడ్డి, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుణగంటి కమలాకర్, ఐకెపి పాపయ్య,మండల పార్టీ అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్,బిక్కు నాయక్,గంగరబోయిన శ్రీనివాస్, ఆదాం,గాడిపెల్లి జీవన్, జాంగిర్, దాసరి శ్రీను,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్తేజం నింపిన ప్రియాంకా గాంధీ గెలుపు

### నాలుగు లక్షలపై చిలుక రికార్డ్ మెజారిటీ సాధించడం హర్షణీయం

### కాంగ్రెస్ వర్దన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్




టైమ్స్ఆఫ్ వార్త-వర్దన్నపేట:

పోటీ చేసిన తొలి ఎన్నికలోనే ప్రియాంకా గాంధీ గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం మరింత రెట్టింపు అయిందని కాంగ్రెస్ పార్టీ వర్దన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ అన్నారు. శనివారం వర్దన్నపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ రాజీనామాతో కేరళ రాష్ట్రంలోని వాయనాడు పార్లమెంట్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రియాంకా గాంధీ బరిలో నిలిచి నేడు వెలువడిన ఫలితాల్లో రికార్డ్ మెజారిటీ సాధించడం హర్షణీయం అన్నారు. నాలుగు లక్షల పై చిలుకు మెజారిటీ ఇచ్చి గెలిపించి కేరళ రాష్ట్ర ప్రజలకు గాంధీ కుటుంబం పట్ల ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని తెలిపారు.

## ఆధారాలు లేకుండా వార్తలు ప్రసారం చేయవద్దు

### అమీన్పూర్ ఎమ్మార్వో రాధ



టైమ్స్ఆఫ్ వార్త-అమీన్పూర్:

అమీన్పూర్ ప్రజలకు రెవెన్యూ యంత్రాంగంపై పూర్తి నమ్మకం ఉందని ఆధారాలు లేకుండా వార్తలు ప్రసారం చేయవద్దని అమీన్పూర్ ఎమ్మార్వో రాధా మీడియాకు విజ్ఞప్తి చేశారు. శనివారం అమీన్పూర్ మండల్ బొమ్మనుకుంటలో సర్వేనెంబర్ 30లో 720 ఎకరాల భూమిపై మంత్రి దామోదర్ రాజనర్సింహ కన్నేసారని దానికి కలెక్టర్, ఎమ్మార్వో పూర్తిగా సహకరిస్తున్నారని ఒక మీడియాలో ప్రసారం కావడంతో అమీన్పూర్ ఎమ్మార్వో రాదా మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నిజా నిజాలు తెలుసుకోకుండా వార్త ప్రచారాలు చేయడం వలన ప్రజలకు తప్పుడు సమాచారం ఏర్పడుతుందని అందుకే పూర్తి ఆధారాలతో వివరాలు వెల్లడిస్తామని బొమ్మనుకుంటలో మొత్తం 720 ఎకరాల భూమి ఉంది. అందులో 240 ఎకరాలు భూమికి రైతులకు ఓఆర్సి ఉందని, 384 ఎకరాల భూమి రైతులకు ప్రభుత్వానికి మధ్య కోర్టు పరిధిలో ఉందని ఆమె అన్నారు. ఇది పాన్ మొత్తం మక్త ఇనాం భూమి అని అయితే అక్కడ కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్నారన్న సమాచారం మేరకు 21 సెప్టెంబర్ 2024లో పోలీసుల సహకారంతో అక్రమ నిర్మాణాలను తొలగించామని అన్నారు. అయితే ఈమధ్య మల్లి కబ్జాలు అవుతున్నాయని తెలుసుకొని 19వ తారీకున కబ్జాలు తొలగించడానికి పూనుకున్నామని, అయితే ఆరోజు వీలుకాక పోవడం వల్ల 22 తారీకు పోలీసులు సహకారంతో అక్కడ అక్రమ నిర్మాణాలను తొలగించామని అన్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహమ్మద్ సోహెల్ అనే వ్యక్తి అక్రమాలకు పాల్పడ్డాడని తెలిసిందని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సిఫారస్ చేశామని ఎమ్మార్వో రాధ తెలిపారు.

## నిరుపేదల వైద్య ఖర్చులకు సీఎం సహాయనిధి తోడ్పాటు

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



టైమ్స్ఆఫ్ వార్త-హనుమకొండ:

ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం హనుమకొండలోని సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14, 43వ డివిజనులకు చెందిన 6 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు సుమారు రూ.2 లక్షల 6 వేల రూపాయల విలువ గల చెక్కులను వర్దన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు అడుప మహేష్, యకంబ్రచారి, సౌరం అభిలాష్, గ్రామశాఖ అధ్యక్షులు ముచ్చర్ల స్టాలిన్, గొలుసుల సంతోష్, ఈర్ల రాజేందర్, నర్సింగోజు నరేందర్ చారి, లింగస్వామి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగు రవీందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కామారెడ్డి జిల్లా మత్స్యకర సంఘం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:





ప్రభుత్వ రాయతీపై 100%ఉచిత చేప పిల్లల పంపిణీ శనివారం చివరి రోజు కావడం వల్లకామారెడ్డి జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కావడానికి సహకరించిన బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి కి కామారెడ్డి జిల్లా మత్స్యకర్ల సంఘ డైరెక్టర్లకి, సంఘాల అధ్యక్షులకు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు మీ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని ఆయన కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
24-11-2024


# విధుల పట్ల పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం

## ఇద్దరి కార్యదర్శులపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని రావినూతల గ్రామ పంచాయతీ కార్యదర్శి నాయుడు వెంకట రమణ, ముష్టికుంట్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి గత కొన్ని రోజులుగా తమ విధులకు గైర్హాజరవుతున్నారు. ఈ సందర్భంగా శనివారం ఎంపీఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి మాట్లాడుతూ రావినూతల,ముష్టికుంట్ల గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎటువంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజర్ అవడం వాస్తవమేనని, ఫోన్ ద్వారా పలు మార్లు సంప్రదించిన అందుబాటులో లేరన్నారు. శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్, పంచాయతీ అధికారి నిర్వహించిన సమావేశంలో మండలంలో గల పంచాయతీ కార్యదర్శులు యొక్క పనితీరు ప్రస్తావన రాగా పైన పేర్కొన్న గ్రా మాల యొక్క పంచాయతీ కార్యదర్శుల యొక్క ప్రవర్తన పై రిపోర్ట్ అందజేసినట్లు ఆయన తెలిపారు. వీరి స్థానంలో ఇంచార్జి కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అధికా రులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరవుతున్న ఇద్దరు పంచాయతీ కార్యదర్శులపై జిల్లా ఉన్నతాధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం



టైమ్స్ఆఫ్ వార్త-అమీన్పూర్:

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భముగా శనివారం అమీన్పూర్ మండలం బీహెచ్ఈఎల్ మెట్రో యాక్సిస్ ఓం కాలనీలా మెయిన్ రోడ్డు చౌరస్తాలో ఈర్ల రాజు ముదిరాజ్ అమీన్పూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపుతూ ప్రజలకు, కార్యకర్తలకు స్వీట్లు తినిపిస్తూ ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.... రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలియజేశారు. ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ మహారాష్ట్ర ప్రజలు భారతీయ జనతా పార్టీకి భారీ విజయాన్ని ప్రజలు కట్టబెట్టారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి ఓటేసి రాష్ట్రంలో అధికారం తీసుకురావడానికి కృతనిచ్చయంతో ఉన్నారని తెలిపారు. మనదేశం ప్రపంచ దేశంలో గుర్తింపు పొందాలన్నా, అభివృద్ధి చెందాలన్నా, సనాత ధర్మం కాపాడాలన్న యువతకు ఉద్యోగాలు రావాలన్నా, రైతులు గౌరవంగా బతకాలన్న భారత దేశంలో భారతీయ జనతా పార్టీ నాయకత్వం అవసరమని, ప్రజలందరూ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు అంజి రెడ్డి, ఆంజనేయులు గౌడ్, మండల ఉపాధ్యక్షులు శ్రీహరి, శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్, బీజేపీ పార్టీ యువ మోర్చ అధ్యక్షులు వెంకటేష్, కిసాన్ మోర్చ అధ్యక్షులు వీరాంజనేయులు, మండల సెక్రెటరీలు రాజు, శ్రీధర్ కోశాధికారి రాకేష్, బీజేవైయం జనరల్ సెక్రటరీ ఈర్ల లిఖిల్, బూత్ అధ్యక్షులు నాగేంద్ర, రంజిత్, బాల్రాజ్, కార్యకర్తలు, రమంజి తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం ఎత్తిపోతలకు రూ.571కోట్లు

మంథని శాసనసభ నియోగవర్గం పరిధిలోని 63 గ్రామాలను సస్యశ్యామలం చేయగల చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2007లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటిదాకా 75 శాతం పూర్తయ్యాయి. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎత్తపోతల పథకాన్ని తక్షణం పూర్తి చేయాల్సిన ప్రాజెక్టుల జాబితాలో చేర్చింది. శనివారం ఎర్రమంజిల్ కాలనీలోని జలసౌథలో నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఉన్నతాధికారులతో సమీక్ష జరిగింది. చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర్) ఎత్తిపోతల పథకం పనులకు రూ.571.57 కోట్లు పరిపాలనా అనుమతి లభించినట్టు సమీక్ష అనంతరం మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. మొత్తం 45 వేల ఎకరాలకు సాగునీరు, అర టీఎంసీ నీటిని మంచి నీటి సరఫరా కోసం వినియోగించనున్నట్టు ఆయన తెలిపారు. గోదావరి నుంచి అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని తరలించి కన్నెపల్లి వద్ద ఒకటో పంప్ హౌజ్ ద్వారా 4.2 టిఎంసీల నీరు దిగువన రెండో పంప్ హౌజ్ కు నీరు సరఫరా అవుతుంది. మొదటి పంపు హౌజ్ సెకనుకు 600 క్యూబిక్ ఫీట్ల నీటిని ఎత్తిపోస్తుంది. అక్కడి నుంచి మందిరం చెరువు, ఎర్ర చెరువుకు నీటి సరఫరా జరుగుంది. మిగిలిన నీరు రెండో పంపు హౌజ్ కు చేరుతుంది. కాటారంలో ఏర్పాటు చేసే రెండో పంపు హౌజ్ ద్వారా గారెపల్లి, పోలారం, తాండ్ర, యెల్లాపూర్, కొత్తపల్లి, రుద్రారం, ధన్వాడ, ఆదివారం పేట, గుమ్మలపల్లి, వీరాపూర్, గూడూర్ చెరువులకు గోదావరి జలాలు చేరతాయి. ఈ పథకంలో భాగంగా ఎర్ర చెరువు సామర్థ్యాన్ని పెంచుతారు. వరదకు తెగిపోయిన రుద్రారం చెరువు గండిని పూడ్చి బలోపేతం చేసే పనులు కూడా పూర్తి కావచ్చాయి. రానున్న రెండేళ్లలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి చెరువుల ద్వారా సాగునీరు అందించాలని నీటి పారుదల శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. శ్రీరాంసాగర్ నీటితో 28 వేల ఎకరాల ఆయకట్టు : ప్రస్తుతం మంథని నియోజకవర్గంలో శ్రీరాంసాగర్ జలాలతో 28,800 ఎకరాలకు సాగునీరు అందుతోంది. డి-83 డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా గుండారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి గోదావరి జలాలు చేరుకుంటాయి. అక్కడి నుంచి 24 మైనర్ కాల్వల ద్వారా మొత్తం 28.800 ఎకరాలకు సాగునీరు అందేది. కాలక్రమేణా మైనర్లలో పూడిక చేరడం లాంటి పలుకారణాల వల్ల నిర్దేశిత ఆయకట్టుకు నీరు అందడం లేదు. గుండారం చెరువు నుంచి మైనర్ల చివరి వరకు మరమ్మతులు జరిపి నీటి సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు శ్రీరాంసాగర్ ఇంజనీర్లను ఆదేశించారు.

# హిందీ మహావిద్యాలయ గుర్తింపు రద్దు

హైదరాబాద్: నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల విద్యా ధృవీకర ణ పత్రాలను పోర్జరీ చేసిన ఓ కళాశాలపై ఉస్మానియా విశ్వవిద్యాలయం కఠిన చర్యలకు దిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఉత్తీర్ణులైన విద్యార్థులను ఫెయిలైనట్లుగా, ఫెయిలైన విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తప్పుడు సమాచారాన్ని అందించిన హిం దీ మహావిద్యాలయ అనుబంధ గుర్తింపును రద్దు చేస్తూ ఒయు సంచలన నిర్ణయం తీ సుకుంది. 2019 -2022వ విద్యాసంవత్సరానికి సంబంధించి యుజి ఆరో సెమిస్ట ర్ పరీక్షల్లో ఫెయిలైన 49 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లుగా, ఉత్తీర్ణులైన ఐదుగురు విద్యార్థులు ఫెయిలైనట్లుగా తారుమారు చేసిన జాబితాను ఒయు పరీక్షల నియంత్రణ కార్యాలయానికి హిందీ మహావిద్యాలయ సమర్పించింది. సదరు విద్యాసంస్థ టిఆర్(ట్యాబులేషన్ రికార్డ్) రికార్డులపై అనుమానం రావటంతో ఒయు అధికార యంత్రాంగం సమగ్ర విచారణకు ఆదేశించింది. మూడు దఫాలుగా హిందీ మహావిద్యాలయ విద్యాసంస్థను సందర్శించిన కమిటీ విస్తుపోయే అంశాలను గుర్తించింది. మార్కుల జాబితాలన్నీ ఫోర్జరీ చేసినట్లుగా కమిటీ గుర్తింపు స్వయంప్రతిపత్తి కలిగిన హిందీ మాహావిద్యాలయ స్వయంగా పరీక్షల నిర్వహణ, జవాబుపత్రాల మూల్యాంకనం తమ అధ్యాపకులతోనే నిర్వహిస్తోంది.

# మహారాష్ట్రలో మహాయుతి కూటమి విజయం



మొదటి పేజీ తరువాయి)..

## తదుపరి సీఎంపై మంతనాలు



ముఖ్యమంత్రి ఎవరనే విషయంలో అధికార మహాయూతి కూటమిలో అప్పుడే భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ఎక్కువ స్థానాలు గెలుచుకున్న పార్టీకి చెందిన వారే ముఖ్యమంత్రి కావాలని ఎక్కడా లేదని ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి లడ్కీ బహిన్ యోజన పథకం అధికార కూటమికి ఓట్ల వర్షం కురిపించిందని అంటూ మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి పదవి కోసం తీవ్రంగా పోటీ పడుతున్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ మాత్రం మూడు పార్టీలు కలిసి నిర్ణయం తీసుకుంటాయని చెప్పారు. 'ముఖ్యమంత్రి పదవిపై కూటమిలో విభేదాలేవీ లేవు. మొదటి రోజు నుండే మేమంతా స్పష్టతతో ఉన్నాం. మూడు పార్టీల నేతలు కూర్చొని సీఎంను నిర్ణయిస్తారు' అని ఆయన తెలిపారు. 'ప్రజలు తీర్పు ఇచ్చారు. ఎన్సీపీ అసలైన వారసత్వం అజిత్ పవార్దేనని వారు స్పష్టం చేశారు. శివసేన కూడా ఏక్నాథ్ షిండేదేనని తేల్చి చెప్పారు. మా ట్రాక్ రికార్డు బాగుంది. దానిని చూసి ప్రజలు మాకు ఓటేశారు' అని అన్నారు. మరాఠాలు, ఓబీసీలు తమ వెంటే ఉన్నారని చెప్పారు. తాము ఎవరి పైనా ప్రతీకారం తీర్చుకోబోమని, ప్రతిపక్షాలను గౌరవిస్తామని తెలిపారు. కాగా ఫడ్నవీస్ను తదుపరి ముఖ్యమంత్రిని చేయాలని బీజేపీ ఎమ్మెల్సీ ప్రవీణ్ దారేకర్ డిమాండ్ చేశారు. బీజేపీ అతి పెద్ద పార్టీగా అవతరించిందని, కాబట్టి ఫడ్నవీస్నే సీఎంను చేయాలని ఆయన కోరారు.ఇదిలావుండగా తన తండ్రిని ముఖ్యమంత్రిగా చూడాలని మహారాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కుమారుడు జే పవార్ వ్యాఖ్యానించారు. బారామతిలోని ప్రతి ఒక్కరూ తన తండ్రిని సీఎం కుర్చీలో చూడాలని ఆశిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇది అభివృద్ధికి లభించిన విజయమని, కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకొని పోయిందని బీజేపీ జాతీయ కార్యదర్శి అరుణ్ సింగ్ చెప్పారు. చారిత్రక విజయం సాధించిన ఫడ్నవీస్ను కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ అభినందించారు.

# రేవంత్ మాటలను మరాఠాలు నమ్మలేదు

మొదటి పేజీ తరువాయి)..

## రానున్నది ప్రాంతీయ పార్టీల శకమే



మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు, ప్రాంతీయ ఆస్తిత్వాలను చులకనగా చూసిన రెండు జాతీయ పార్టీలను ప్రజలు తిరస్కరించారని కెటిఆర్ అన్నారు. 2024 లోక్సభ ఎన్నికల ఫలితాల నాటి నుంచే దేశంలో సంకీర్ణ శకం మొదలైందని గుర్తు చేశారు. భవిష్యత్లోనూ ఇదే ట్రెండ్ కొనసాగటం ఖాయమని వ్యాఖ్యానించారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలు సొంతంగా ఏ రాష్ట్రంలో కూడా ప్రభుత్వాలు ఏర్పాటు చేసే పరిస్థితిలో లేవని చెప్పారు. జాతీయ పార్టీలకు అడ్డుగా నిలబడి రాష్ట్రాల అస్తిత్వం, అభివృద్ధి కోసం పోరాటం చేసే పార్టీలను వేధిస్తే ప్రజలే తిరగబడి బుద్ధి చెబుతామని జారండ్ ప్రజలు నిరూపించారన్నారు. హేమంత్ సోరెన్ను వేధించిన కేంద్రానికి ఈ ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టారని పేర్కొన్నారు.జార▯ండ్లో ఘన విజయం సాధించిన జారండ్ ముక్తి మోర్చాకు, ఆ పార్టీ అధ్యక్షులు హేమంత్ సోరెన్కు కెటిఆర్ అభినందనలు తెలిపారు.

## ప్రాంతీయ పార్టీలతో అండతోనే మహారాష్ట్రలో బిజెపి గెలుపు

మహారాష్ట్రలోనూ బిజెపి గెలిచేందుకు ప్రాంతీయ పార్టీ నేతలు ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ లే కీలకమయ్యారని కెటిఆర్ అన్నారు. ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యత పెరగడం దేశ సమాఖ్య స్ఫూర్తికి, రాష్ట్రాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని చెప్పారు. భవిష్యత్తులోనూ కెసిఆర్ లాంటి బలమైన ప్రాంతీయ నాయకులను ప్రజలు ఆశీర్వదించి, అండగా నిలిస్తే దేశాభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధి ఆ తీర్పు దోహదం చేస్తుందని తెలిపారు.

## కాంగ్రెస్ చేతగాని తనంతోనే బిజెపి పురోగతి

మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమితో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలహీన పడుతుందని కెటిఆర్ చెప్పారు. గతంలో హర్యానాలో, ఇప్పుడు మహారాష్ట్రలో గెలుస్తుందని భావించినప్పటికీ రెండు రాష్ట్రాల్లో ప్రజల మనసులను ఆ పార్టీ గెలుచుకోలేకపోయిందన్నారు. తెలంగాణ, కర్ణాటకలో మోసాలను దేశ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ఫలితాలతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఏమాత్రం మంచి అభిప్రాయం లేదని తేలిపోయిందని స్పష్టం చేశారు. బిజెపికి బలమైన ప్రతిపక్షంగా కూడా నిలవలేని దయనీయ పరిస్థితిలో ఆ పార్టీ ఉందని చెప్పారు. కేవలం కాంగ్రెస్ చేతగానీ, అసమర్థ విధానాల కారణంగానే బిజెపి మనుగడ కొనసాగుతుందని అన్నారు. ప్రాంతీయ పార్టీలు బలంగా లేని చోట మాత్రమే బిజెపి గెలుస్తుందని పేర్కొన్నారు. తమ చేతగాని తనాన్ని, అసమర్థతను గుర్తించాల్సింది పోయి ఇప్పటికీ సిగ్గు లేకుండా ప్రాంతీయ పార్టీలను ఎలా అంతం చేయాలన్న కుట్రపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టిందని మండిపడ్డారు. ప్రాంతీయ పార్టీలను లేకుండా చేయాలన్న కుట్రలో కాంగ్రెస్ ఎక్కువ కాదు%ా %బిజెపి తక్కువ కాదని అన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి దేశంలో ప్రాంతీయ పార్టీలు ఉండొద్దన్నట్లుగా కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన ప్రాంతీయ పార్టీలను ఏమీ చేయలేరని కెటిఆర్ అన్నారు.


# ఫార్మా కాదు.. ఇండస్ట్రియల్ పార్కు..

మొదటి పేజీ తరువాయి)..

వెల్లివిరిసేలా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. డిసెంబరు 9న సచివాలయం ముఖద్వారం ఎదుట ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని సీఎం నిర్ణయించారు. ఆరోజు సాయంత్రం జరిగే ఈ వేడుకలకు తెలంగాణ ఉ ద్యమకారులను, మేధావులను, విద్యావంతులను, వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన వారందరినీ ఆహ్వానించాలని సూచించారు.

## శాఖలవారీగా ప్రగతి నివేదికలు..

డిసెంబరు 1 నుంచి శాఖల వారీగా నిర్దేశించిన కార్యక్రమాలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులకు సీఎం సూచించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలతోపాటు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలన్నీ ఈ వారం రోజుల్లో జరిగేలా ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. తమ శాఖల వారీగా రోజుకో మంత్రి తొలి ఏడాదిలో చేపట్టిన కార్యక్రమాల ప్రగతి నివేదికతోపాటు భవిష్యత్తు ప్రణాళికను మీడియా ద్వారా ప్రజలకు వివరించాలన్నారు. డిసెంబరు 7 నుంచి మూడు రోజులపాటు సచివాలయ పరిసరాలు, ట్యాంక్బండ్, నెక్లెస్ రోడ్ ప్రాంతమంతా తెలంగాణ వైభవం వెల్లివిర్టిసలా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మూడురోజులపాటు తెలంగాణ సంస్కృతి, కళారూపాలు ఉట్టిపడే కార్యక్రమాలతోపాటు మ్యూజికల్ షోలు, ఎయిర్ షో, డ్రోన్ షోలను నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, కాలేజీల్లోనూ ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ నెల 30న మహబూబ్నగర్లో నిర్వహించ తలపెట్టిన రైతు సదస్సును 28 నుంచి మూడు రోజులపాటు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని రైతులందరూ పాల్గొనేలా చూడాలన్నారు. దీనిని బహిరంగ సభలా కాకుండా వ్యవసాయ రంగంలో రైతులకు అవగాహన కలిగించేలా అవగాహన సదస్సుగా నిర్వహించాలని సూచించారు. ఈ అంశంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి శనివారం జూబ్లీహిల్స్లోని తన నివాసంలో అధికారులతో రేవంత్ సమావేశమయ్యారు




# జైస్వాల్,రాహుల్ అదరహో

## అర్థ సెంచరీలు బాదిన ఓపెనర్లు.. పేస్ దళపతి బుమ్రా ఐదు వికెట్ల ప్రదర్శన

## భారత్ రెండో ఇన్నింగ్స్ 172/0.. ఆసీస్ తొలి ఇన్నింగ్స్ 104/10



పెర్త్ : యశస్వి జైస్వాల్ (90 బ్యాటింగ్, 193 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్లు), కెఎల్ రాహుల్ (62 బ్యాటింగ్, 153 బంతుల్లో 4 ఫోర్లు) అజేయ అర్ధ సెంచరీలతో అదరగొట్టారు. పిచ్ నెమ్మదిగా పేస్ నుంచి బ్యాటింగ్కు అనుకూలంగా మారుతుండగా.. భారత ఓపెనర్లు ఆసీస్ బౌలర్లను ఆడుకున్నారు. రెండో రోజు ఆటలో రెండు సెషన్ల పాటు బ్యాటింగ్ చేసిన భారత్ వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. 57 ఓవర్ల పాటు ఆసీస్ బౌలర్లు వికెట్ కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అంతకుముందు, ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్లో 104 పరుగులకు కుప్పకూలింది. మిచెల్ స్టార్క్ (26, 112 బంతుల్లో 2 ఫోర్లు), అలెక్స్ కేరీ (21, 31 బంతుల్లో 3 ఫోర్లు) ఆసీస్కు మూడెంకల స్కోరు అందించారు. భారత కెప్టెన్ జశ్ప్రీత్ బుమ్రా (5/30) ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 218 పరుగుల ముందంజలో కొనసాగుతోంది. తొలి రోజు ఆటలో ఏకంగా 17 వికెట్లు పతనం అవగా.. రెండో రోజు ఆటలో కేవలం మూడు వికెట్లు పడ్డాయి.

## యశస్వి, రాహుల్ షో

తొలి ఇన్నింగ్స్లో 46 పరుగుల విలువైన ఆధిక్యం సాధించిన టీమ్ ఇండియాను ఓపెనర్లు తమదైన ఇన్నింగ్స్లతో తిరుగులేని స్థానంలో నిలబెట్టారు!. తొలి ఇన్నింగ్స్లో డకౌట్ నుంచి పాఠం నేర్చుకున్న యశస్వి జైస్వాల్ బంతిని బలంగా బాదేందుకు చూడలేదు. క్రీజులో నిలబడి వికెట్ల మధ్య పరుగుపై ఫోకస్ పెట్టాడు. నెమ్మదిగా ఒక్కో పరుగూ జోడించిన జైస్వాల్.. 123 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. జైస్వాల్ కెరీర్లో ఇదే అత్యంత నెమ్మదైన అర్ధ సెంచరీ. కమిన్స్పై ట్రేడ్మార్క్ అప్పర్కట్, స్టార్క్పై డీప్ స్క్వేర్లెగ్లో బౌండరీ, లయాన్ ఓవర్లో క్రీజు వదిలి సంధించిన సిక్సర్ యశస్వి ఇన్నింగ్స్లో హైలైట్. కెఎల్ రాహుల్ తొలి ఇన్నింగ్స్ జోరు కొనసాగించాడు. వివాదాస్పద డీఆర్ఎస్ నిర్ణయానికి బలైన రాహుల్.. రెండో ఇన్నింగ్స్లో అదే క్లాస్ చూపించాడు. ఏమాత్రం దూకుడు చూపకుండా అద్భుతంగా ఆడాడు. వేగంగా పరుగులు రాబట్టిన యశస్వికి మరో ఎండ్ నుంచి చక్కని సహకారం అందించాడు. మిచెల్ స్టార్క్, హాజిల్వుడ్ను ఎదుర్కొనేందుకు జైస్వాల్ క్రీజు లోపల నిలబడి బంతులను ఎదుర్కొన్నాడు. రాహుల్, యశస్వి తొలి వికెట్కు అజేయంగా 172 పరుగులు జోడించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066